కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రిక
కార్యాలయం నందు పని చేయుటకు
డిటిపి ఆపరేటర్ కావలెను.
సెల్: 9393949345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 14 విశాఖపట్నం, 17 అక్టోబరు 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

ఇన్ఫోసిస్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభించిన సీఎం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఇన్ఫోసిస్ ప్రతినిధులు నిలంజన్ రాయ్ (చీఫ్ పైనాన్షియల్ ఆఫీసర్), నీలాద్రిప్రసాద్ మిశ్రా (వైస్ ప్రెసిడెంట్), ఇతర ఇన్ఫోసిస్ ప్రతినిధులకు, నా మంత్రివర్గ సహచరులకు, ఇతర అతిథులకు అభినందలు.

ఇన్ఫోసిస్ ప్రారంభోత్సవంలో భాగం అయినందుకు చాలా ఆనందంగా ఉంది. విశాఖపట్నం నగరానికి విశేషమైన సామర్థ్యం ఉంది. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై తరహాలో విశాఖపట్నం కూడా ఐటీ హబ్గా మారబోతోంది. ఆ స్థాయిలో ఈ నగరానికి సహకారం అందిస్తున్నాం అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్ తరహా మెట్రో నగరం ఆంధ్రప్రదేశ్లో లేదు. ఐటీ, ఐటీ సేవలకు సంబంధించిన పరిశ్రమలు గతంలో విశాఖపట్నంలో ఏర్పాటు కాలేదు. వాస్తవానికి ఆ కంపెనీల ఏర్పాటుకు కావాల్సిన అన్ని అర్హ తలు, సామర్థ్యం విశాఖలో ఉన్నప్పటికీ ఈ కంపెనీలన్నీ అప్పటి రాజధాని హైదరాబాద్ నగరంలోనే ఏర్పాటు అయ్యాయి. అప్పట్లో విశాఖపట్నానికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదు. అయిన ప్పటికీ ఏపీలో విశాఖపట్నం అతిపెద్ద నగరం. టయర్ టవన్ సిటీగా ఎదగడానికి కావాల్సిన అన్ని అర్హతలు, సామర్థ్యం ఈ నగరానికి ఉన్నాయి.

విశాఖలో ఇప్పటికే అత్యంత ప్రతి ష్ఠాత్మక సంస్థలు ఏర్పాటు అయ్యాయి. 14 ఇంజనీరింగ్ కాలేజీలు, 8 యూనివర్సిలు, 4 మెడికల్ కాలేజీలు, 12 డిగ్రీ కాలేజీలతో విశాఖపట్నం ఎడ్యుకేషన్ హబ్గా తయారయింది. ఇక్కడ నుంచి ఏడాదికి దాదాపు 12వేల నుంచి 15 వేల మంది ఇంజనీర్లు తమ డిగ్రీ

(మిగతా 2లో)

మహేశ్వరి అవతారంలో రాజశ్యామల అమ్మవారు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాజశ్యామలా అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు విశాఖ శ్రీ శారదాపీఠంలో కొనసాగుతున్నాయి. రాజశ్యామల అమ్మవారు రెండో రోజు సోమవారం శ్రీ మహేశ్వరీ దేవి అవతారంలో దర్శనమిచ్చారు. అమ్మవారి అలంకారం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పరాలిచ్చే తల్లిగా అభయ హస్తం, కోపాన్ని, అహాన్ని హరించేందుకు త్రిశూలం, వేదాలను పరిరక్షించేందుకు జింక, పరశులను చేతపట్టి మహేశ్వరి అమ్మవారు భక్తులను అనుగ్రహించారు. తమిళ నాడుకు చెందిన అలంకార భట్టర్లు ప్రత్యేకంగా అమ్మ వారిని అలంకరించారు. మహేశ్వరి అవతారంలో దర్శనమిచ్చిన రాజశ్యామల మాతకు పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మా నందేంద్ర స్వాములు హారతులిచ్చారు. అనంతరం పీఠం అధిష్ఠాన

(మిగతా 2లో)

విశాఖ విమానాశ్రయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన ఎంవీవీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాల కార్యక్రమాలకు విశాఖ విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవనీయులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని విశాఖ విమానాశ్రయంలో సోమవారం ఉదయం విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ. మర్యాదపూర్వకంగా కలిశారు.

అప్పటివరకు పీటీ వారెంట్పై విచారణ వద్దు

ఏసీబీ కోర్టును ఆదేశించిన ఏపీ హైకోర్టు

అమరావతి: తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చుట్టూ కేసుల పరంపర కొనసాగుతూనే ఉంది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్పై హైకోర్టులో విచారణ తిరిగి ఈ నెల 18న జరగనుంది. సోమవారం ఇన్నర్ రింగ్ రోడ్ కేసును విచారించిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చంద్రబాబు ముందస్తు బెయిల్ను ఏపీ హైకోర్టు ఈ నెల 18 వరకు పొడగించింది. అప్పటి వరకు పీటీ వారెంట్పై విచారణ చేపట్టవద్దని హైకోర్టు ఏసీబీ కోర్టును ఆదేశించింది. అయితే, ఈ పిటిషన్కు సంబంధించి 500 పేజీల కౌంటర్ను సీఐడీ కోర్టుకు సమర్పించింది. మరోవైపు అమరావతి అస్సైన్డ్ భూముల కేసులో విచారణను హైకోర్టు నవంబర్ ఒకటికి వాయిదా వేసింది. అమరావతి అస్సైన్డ్ భూముల కేసులో ఇప్పటికే విచారణ పూర్తైంది. కానీ, కొత్త ఆధారాలు దొరికాయని కేసు తిరిగి తెరవాలని కోరుతూ సీఐడీ మరో పిటిషన్ను కోర్టులో దాఖలు చేసింది. ఈ సందర్భంగా కొన్ని ఆడియో ఫైల్స్ను సీఐడీ హైకోర్టుకు సమర్పించింది. మరిన్ని ఆధారాలు వీడియో రూపంలో అందజేస్తామని ఉన్నత న్యాయస్థానానికి సీఐడీ వివరించింది. సీఐడీ అధికారులు సమర్పించిన ఆధారాలను హైకోర్టు పరిశీలించింది. అయితే, సీఐడీ పిటిషన్ విచారణపై మాజీ మంత్రి నారాయణ తరపున న్యాయవాదులు అభ్యంతరం వ్యక్తం చేశారు. తీర్పు ఇచ్చే సమయంలో మళ్లీ పిటిషన్ సరికాదని వాదించారు. దీనిపై ఏమైన అభ్యంతరాలుంటే కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఈ కేసు విచారణను హైకోర్టు నవంబర్ ఒకటిన చేపట్టనుంది.

మరో వైపు, స్కిల్ డెవలప్మెంట్ కేసులో టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా

లోకేష్కు సన్నిహితుడైన కిలారు రాజేశ్ను సీఐడీ ప్రశ్నించింది. మొత్తంగా 20-25 ప్రశ్నలు తనను అడిగారని రాజేశ్ తెలిపారు. ఇందులో 10- ప్రశ్నలు మాత్రమే స్కిల్ డెవలప్మెంట్కు సంబంధించినవని మిగిలినవి సంబంధం లేని ప్రశ్నలను అడిగారంటూ రాజేశ్ వెల్లడించారు. చంద్రబాబును నేరుగా ఎదుర్కోలేక ఈ కేసు అల్లారంటూ రాజేశ్ ఆరోపించారు.

అటు, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ కేసులో మాజీ మంత్రి నారాయణ భార్య రమాదేవి, ఆయన బావమరిది రాపూరి సాంబశివరావు పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. 41A

(మిగతా 2లో)

బీచ్ క్లీనింగ్ మిషన్ వాహనాలను ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖ నగరంలో బీచ్ లను పరిశుభ్రపరచుటకు ఆధునికతతో కూడిన సాంకేతిక పరమైన బీచ్ క్లీనింగ్ వాహనాలు విశాఖ నగర సుందరీకరణకు చాలా అవసరమని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మధురవాడ ఐటి సెజ్ హిల్-3 నందు రూ.13 కోట్ల వ్యయంతో జివిఎంసి ఏర్పాటు చేసిన ఆరు బీచ్ క్లీనింగ్ వాహనాలను ప్రారంభోత్సవం చేశారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ముందుగా వాహనాల పనితీరును అక్కడ ఏర్పాటు చేసిన వీడియో ప్రదర్శన ద్వారా తిలకించిన తదుపరి ఒక వాహనాన్ని అధిరోహించి డ్రైవర్ కూర్చున్న చోట కేబిన్తో పాటు ఎయిర్ కండిషన్ ఏర్పాటు చేయాలని అధికారులకు, వాహనాల తయారీ సంస్థ ప్రతినిధులకు సూచించారు. విశాఖ నగరానికి సముద్రతీరం తలమానికమని, ఈ సముద్ర తీర పరిశుభ్రతకు, పరిరక్షణకు ఆధునికతో కూడిన బీచ్ క్లీనింగ్

మెషిన్ వాహనాలు ఎంతో అవసరమని, ఈ వాహనాల ద్వారా విశాఖ నగర బీచ్ లలో వ్యర్థాలను వెలికి తీయడం ద్వారా కాలుష్యాన్ని అరికట్టవచ్చునని, తద్వారా విశాఖ నగరంలో క్లీనర్ బీచ్ పర్యాటకుల సంఖ్య మరింత పెరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు.

ఈ వాహనాలు పాడు టెక్ సంస్థ జర్మన్ టెక్నాలజీతో తయారు చేసిందని, మూడు సంవత్సరాలు ఆపరేషన్ మరియు మెయింటినెన్స్ కొరకు ఆ సంస్థకు జివిఎంసి ఇవ్వడం జరిగిందని, 100 మీటర్ల వెడల్పు, 2 కిలో మీటర్ల పొడవు కల్గిన బీచ్ ప్రదేశాన్ని 100 మందితో పరిశుభ్రపరిస్తే ఈ ఒక్క మెషిన్ మాత్రం కేవలం 8 గంటలలోనే పరిశుభ్రపరుస్తుందని, బీచ్ లో 10 అంగుళాల లోతైన ఇసుక పొరలలో వ్యర్థాలను,

(మిగతా 2లో)

విజయవంతంగా ముగిసిన 34వ జాతీయ బాస్కెట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అఖిల భారతీయ విద్యా భారతి శిక్షా సంస్థాన్ అధ్వర్యంలో విశాఖ బీపీకే విద్యాసంస్థలు ఆతిధ్యమిచ్చిన 34వ జాతీయ బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు విజయవంతంగా ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు. సోమవారం ద్వారకానగర్ శ్రీకృష్ణ విద్యామందిర్లో నిర్వహించిన ముగింపు వేడుకలు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమయ్యాయి. ఈ వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ముగింపు వేడుకలకు హాజరైన అతిథులు విజేతలకు బహుమతులు, జ్ఞాపికలు అందచేసి అభినందించారు. ఈ సందర్భంగా బీపీకే విద్యాసంస్థల చైర్మన్ పీ ఎస్ అవధాని మాట్లాడుతూ 34వ జాతీయ బాస్కెట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలు విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అండర్ 14 బాలికల విభాగంలో దక్షిణ మధ్య క్షేత్ర జట్టు విజేతగా నిలిచిందని, ఉత్తర్ క్షేత్ర రెండవ స్థానంలో, రాజస్థాన్ క్షేత్ర మూడవ స్థానంలో నిలిచాయని, బాలుర విభాగంలో రాజస్థాన్ క్షేత్ర జట్టు విజేతగా నిలిచిందన,వెస్ట్ యూపీ రెండవ స్థానంలో, పశ్చిమ క్షేత్ర మూడవ స్థానంలో నిలిచినట్లు తెలిపారు.అండర్ 17 బాలికల విభాగంలో ఉత్తర్ క్షేత్ర విజేత గా నిలిచిందని, రాజస్థాన్ క్షేత్ర రెండవ స్థానంలో, వెస్ట్ యూపీ జట్టు మూడవస్థానంలో నిలిచిందని, బాలుర విభాగంలో రాజస్థాన్ క్షేత్ర జట్టు విజేతగా నిలిచిందని, వెస్ట్ యూపీ రెండవ స్థానంలో, మధ్య క్షేత్ర మూడవస్థానంలో నిలిచిందని తెలిపారు. అండర్ 19 బాలికల విభాగంలో దక్షిణ మధ్య క్షేత్ర జట్టు విజేతగా నిలిచిందన,వెస్ట్ యూపీ రెండవ స్థానంలో, పశ్చిమ క్షేత్ర మూడవ స్థానంలో నిలిచినట్లు తెలిపారు.అండర్ 17 బాలికల విభాగంలో ఉత్తర్ క్షేత్ర విజేత గా నిలిచిందని, రాజస్థాన్ క్షేత్ర రెండవ స్థానంలో, వెస్ట్ యూపీ జట్టు మూడవస్థానంలో నిలిచిందని, బాలుర విభాగంలో రాజస్థాన్ క్షేత్ర జట్టు విజేతగా నిలిచిందన,వెస్ట్ యూపీ రెండవ స్థానంలో, మధ్య క్షేత్ర మూడవస్థానంలో నిలిచిందని తెలిపారు. అండర్ 19 బాలికల విభాగంలో దక్షిణ మధ్య క్షేత్ర జట్టు విజేతగా నిలిచిందని,ఈస్ట్ యూపీ,వెస్ట్ యూపీ జట్టు రెండు మూడు స్థానాల్లో నిలిచాయని. బాలుర విభాగంలో దక్షిణ మధ్య క్షేత్ర జట్టు విజేతగా నిలిచిందని, వెస్ట్ యూపీ రెండవ స్థానంలో, ఉత్తర్ క్షేత్ర మూడవ స్థానంలో నిలిచినట్లు తెలిపారు.

టోర్నమెంట్ విజయవంతమవడానికి సహకరించిన స్పాన్సర్లు, అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీపీకే విద్యాసంస్థల కార్యదర్శి ఏ పీ రెడ్డి నాయుడు, ఏట కందన్, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

నిఠారీ సీరియల్ మర్డర్ కేసుల్లో అల్లాహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు- ఉరి శిక్ష రద్దు!

అలహాబాద్: దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నిఠారీ మర్డర్ కేసులో ఉరి శిక్ష పడిన ఇద్దరు నిందితులకు అల్లాబాద్ హైకోర్టు సోమవారం (అక్టోబర్ 16) నిర్దోషులుగా ప్రకటించింది. నిందితుడు సురేందర్ కోలీపై ఉన్న 12 కేసుల్లో కోర్టు నిర్దోషిగా తేల్చుతూ తీర్పు ఇచ్చింది. దీంతో అతనికి విధించిన ఉరిశిక్ష కూడా కోర్టు రద్దు చేసింది. అలాగే మోనిందర్ సింగ్ పంధేర్పై ఉన్న 2 కేసులను అలహాబాద్ హైకోర్టు రద్దు చేసింది. తగిన సాక్ష్యాధారాలతో ప్రాసిక్యూషన్ నిరూపించడంలో విఫలం కావడంతో పంధేర్, కోలీలకు విధించిన మరణ శిక్షకు వ్యతిరేకంగా చేసుకున్న అప్పీళ్లను పరిగణనలోకి తీసుకుని హైకోర్టు ఈ మేరకు నిర్దోషులుగా తీర్పు వెలువరించింది.

వీరిపై ఎటువంటి కేసులు

(మిగతా 2లో)

అవంతి శ్రీనివాసరావు పిలుపుతో గండిగుండంలో ఘనంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి నియోజకవర్గం - (ఆనందపురం మండలం) గండిగుండం పంచాయతీ సోమవారం ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలతో సర్పంచ్ గండి గుండం శ్రీను గారి ఆధ్వర్యంలో గండి గుండం పంచాయతీలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

జగనన్న ఆరోగ్య సురక్ష శిభిరంలో వైద్య సేవలు అందిస్తున్న వైద్యులను స్పెషల్ ఆఫీసర్ సర్పంచ్ మరియు విశాఖ జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు గండి గుండం శ్రీను చేతులు మీదుగా ఘనంగా సన్మానించారు.

కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ గండి గుండం శ్రీను మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికీ కావాల్సింది కూడు గూడు వైద్యం విద్య రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడు అనేది సంక్షేమ పథకాలు అమలు ద్వారా, గూడు అనేది జగనన్న కోలనీ ద్వారా, విద్య అనేది నాడు నేడు ద్వారా పాలన అందిస్తే పేదవాడి కి అందని కార్పొరేట్ వైద్యం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ద్వారా పల్లె పల్లెకు అందిస్తే నేడు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా అందించడం చేస్తున్నారని దీని ముఖ్య ఉద్దేశం రాష్ట్రంలో వైద్యం అందని వారు ఉండకూడదు అని, ఆరోగ్యం ఉంటేనే మనం ఆనందంగా ఉండగలమని అలాంటి ఆరోగ్యవంతమైన జీవితం అందిచడం ప్రభుత్వం ఆశయం అని బాదత్యతో ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు పిలుపు మేరకు విజయవంతం చేస్తామని ఆయన మంత్రిగా యంయల్‌ఏగా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని, ఆనందపురం మండలంలోనే ఈ నాలుగు ఏళ్ళలో 400 కోట్లతో సంక్షేమంతో పాటు అభివృద్ధి చేసారని రాబోయే ఎన్నికల్లో భీమిలి నియోజకవర్గం లో ఆయన్ని మరింత మెజారిటీతో మేమంతా గెలుపించుకుంటాం అని మాట్లాడారు.

గండిగుండం పంచాయతీలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో 640 వైద్య పరీక్ష టోకెన్‌లు ఇవ్వగా 590 మంది వైద్య సేవలను వినియోగించుకున్నారని తెలిపారు.

అనంతరం అంగన్వాడీ కేంద్రం వారు ఏర్పాటు చేసిన పలు రకాల స్టాల్స్‌ను పర్యవేక్షించి పంచాయతీ నుంచి వైద్య సేవలు కోసం వచ్చిన ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సేవలు కోసం సర్పంచ్ గండి గుండం శ్రీను వివరించారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ యం.నత్య పద్మ, మండల అధికారులు, ఆనందపురం మండలం వైసిపి పార్టీ శ్రేణులు, వైద్యులు, వైద్య బృందం, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, సచివాలయం కన్వినర్‌లు గృహ సారథులు, కార్యకర్తలు, ప్రజలు, శ్రీను యువసైన్యం పాల్గొన్నారు.

పంచాంగం
మంగళవారం 17-10-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
ఆశ్వయుజ మాసం

తిథి : తదియ రా. 11.52

నక్షత్రం : విశాఖ రా. 08.17

వర్జ్యం : రా. 12.20 ల 01.56

'మూమెంట్ ఆఫ్ కమిట్మెంట్' ని కాత్తి సీజన్లో ని ప్లాటినమ్ లవ్ బ్యాండ్లతో సెలబ్రేట్ చేసుకోండి

హైదరాబాద్, (విశాఖ సమాచారమ్): వేడుక అనేది ఏ కుటుంబానికి అయినా మదురానుభూతులను మిగులుస్తుంది. అయితే, వేడుకల సీజన్ కూడా ప్రారంభమవుతుంది. ఇప్పుడు ఆనందకరమైన, చిరస్మరణీయమైన సందర్భాలతో నిండిన సమయాల్లోకి ప్రవేశించా. చాలా జంటలకు ఇది ఒక ఎఱపురూపమైన సమయం. ప్రత్యేకంగా బంధాన్ని గౌరవించే కాలం. 'మూమెంట్ ఆఫ్ కమిట్మెంట్' ని కొత్త సీజన్లోని ప్లాటినమ్ లవ్ బ్యాండ్లతో సెలబ్రేట్ చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జంటల ప్రయత్నంగా ఒకరిపై ఒకరు ప్రేమతో ఉంటారు. ఎందుకంటే, వారి ప్రేమ అరుదైనది. విలువైనది. మంచి, చెడు ఈ మధ్యలో ఉన్న ప్రతిదానికి వారు ప్రేమించబడతారు. ఇది మరెవ్వరికీ లేని. ప్రేమ అని వారికి మాత్రమే తెలుసు.

ప్రతిదీ సరిగ్గా అనిపించినప్పుడు ఇష్టపడే భాగస్వామిని గుర్తించినప్పుడు బిగ్గరగా చీర్ లీడర్ గా ఉండాలి. ఆ సమయంలో తమ ప్లాటినం డే ఆఫ్ లవ్ను వ్యక్తం చేస్తారు.. ప్రేమ చాలా అరుదైనది, చాలా ప్రత్యేకమైనది. కూడా. ఆ ప్రత్యేక క్షణాలను ప్లాటినంలో మాత్రమే గుర్తించబడుతుంది. ఇది అరుదైన, అసాధారణమైన లోహం. నక్షత్రాల నుంచి పుట్టిన ప్లాటినం రెండు బిలియన్ సంవత్సరాల క్రితం ఉల్కా క్రాష్ ద్వారా భూమిపైకి వచ్చింది. ఈ విలువైన లోహం ప్రపంచవ్యాప్తంగా ఎంపిక చేయబడిన కొన్ని ప్రదేశాలలో మాత్రమే ఉంది. ఇది బంగారం కంటే 30 రెట్లు అరుదైనది.

95 శాతం స్వచ్ఛమైన, అరుదైన ప్లాటినమ్లో ప్లాటినం లవ్ బ్యాండ్లు ప్రేమకు చిహ్నం. ఒకరి వ్యక్తిత్వాన్ని మరొకరు గౌరవించుకోవడం, ఒకరి విజయాలలో ఆనందించడం, బాధ్యతలను సమానంగా పంచుకోవడాన్ని ఇది సూచిస్తుంది. ప్లాటినం లవ్ బ్యాండ్స్ కొత్త కలెక్షనన్ను పరిచయం చేసింది. ఆకర్షణీయమైన, విలక్షణమైన అల్లికలు, సొగసైన పంక్తులు కలిగి ఉన్న ఈ అద్భుతమైన సేకరణ కచ్చితంగా మనస్సును దోచేయనుంది.

ఈ సేకరణలోని ప్రతి లవ్ బ్యాండ్ ఒక అద్భుత కళాఖండం. ఇది ఒక గాఢమైన అనుబంధం. ఇది సంతోషకరం, నవాలు చేసే క్షణాలు ఈ రెండింటినీ కలుపుతూ శాశ్వతమైన కలయిక నుంచి ఆధునిక సంబంధాల నుంచి ప్రేరణను పొందింది. ఇదే జంటలు పంచుకునే ప్రేమను అసాధారణమైనదిగా చేస్తుంది. ప్లాటినం లవ్ బ్యాండ్ల క్లిష్టమైన మడతలు, సొగసైన తిరుగుళ్లు, ఆధునిక ప్రేమను బలపరిచే లక్షణాలను సూచిస్తాయి. గౌరవం, స్నేహం ఈ అంశాలు ఆధునిక ప్రేమపై ఆధారపడిన అర్థవంతమైన కనెక్షన్లు పునాదిని ఏర్పరుస్తాయి.

ప్లాటినం లవ్ బ్యాండ్లు నిర్వచించే క్షణాలను అనర్గళంగా సంగ్రహించడానికి జ్ఞాపకం చేసుకోవడానికి

రూపొందించబడ్డాయి. అర్థవంతమైన, పరిపూర్ణమైన వ్యక్తీకరణగా పనిచేస్తాయి. అవి నిజంగా ఒక రకమైన

ప్రేమను సూచించే అదర్భవంతమైన గిఫ్ట్‌గా చేస్తాయి నడంలో అతిశయోక్తి లేదు.

విశాఖ జిల్లా షూటింగ్ బాల్ టీంకు శుభాకాంక్షలు తెలిపిన ఇల్లాపు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): పీలేరు లో ఈనెల 18,19 తేదీలలో జరుగనున్న రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు విశాఖ జిల్లా షూటింగ్ బాల్ బాలురు మరియు బాలికల టీం లు ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగింది.

ఎంపికైన టీంల క్రీడాకారులు పీలేరులో జరగనున్న పోటీలకు ప్రయాణం వెళుతుండటంతో వారికి జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యచరణ వర్గం శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

క్రీడాకారులను ఉద్దేశించి జిల్లా షూటింగ్ బాల్ అధ్యక్షులు ఇల్లాపు వెంకట్ జగన్ మాట్లాడుతూ పీలేరులో జరగనున్న ఈ రాష్ట్ర స్థాయి పోటీలకు విశాఖ జిల్లా నుంచి ఎంతో మంది క్రీడాకారులు ఉన్నప్పటికీ మీకు ఉన్న నైపుణ్యం పలన మైదానంలో ఆడే అవకాశం కలిగింది కనుక మీ దృష్టి అంతా కేవలం ఆట పై కేంద్రీకరించి బాగా ఆడి విజయంతో తిరిగి అంతే కాకుండా రావాలని క్రీడాకారులకి ప్రాముఖ్యంగా క్రీడా స్ఫూర్తి ఉండాలని దానిని మైదానంలో ఆచరణ రూపంలో చూపి మన అసోసియేషన్‌కి మంచి పేరు తేవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా షూటింగ్ బాల్ అధ్యక్షులు ఇల్లాపు వెంకట్ జగన్, జిల్లా కార్యదర్శి ముద్దాడ కిశోర్ కుమార్, కో ఆర్డినేటర్ బానూజి రావు, కోశాధికారి కాకి విశ్వనాథ్, బత్తల సత్యం తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన ధాన్యం సేకరణ ఏర్పాట్లు పూర్తిచేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ధాన్యం సేకరణకు సంబంధించిన ఏర్పాట్లను వారం రోజులలో పూర్తి చేయాలని జాయింటు కలెక్టరు కె.ఎస్. విశ్వనాధన్ అధికారులను ఆదేశించారు. జాయింటు కలెక్టరు చాంబరులో నిర్వహించిన సమావేశంలో ధాన్యం సేకరణ ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింటు కలెక్టరు విశ్వనాధన్ మాట్లాడుతూ ధాన్యం సేకరణకు సంబంధించి ఆయా శాఖలకు కేటాయించిన పనులపై తీసుకున్న చర్యల నివేదికలను తదుపరి సమావేశంలో సమర్పించాలని, నిర్లక్ష్యం చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయశాఖ గ్రామ, మండల స్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి రైతు భరోసా కేంద్రానికి నాలుగు లేక అయిదు వాహనాలు కేటాయించి ట్యాగింగు చేయించాలన్నారు. మిల్లర్లు రిజిస్ట్రేషను, వే బ్రిడ్జి టాగింగు పూర్తి చేయాలని, సి.సి. కెమెరాలు, దయ్యర్లు సిద్ధం చేయాలని, అవసరమైన గన్నీ బ్యాగులు రైతు భరోసా కేంద్రం వారీగా సిద్ధం చేయాలన్నారు.

ధాన్యం సేకరణ ప్రక్రియలో సిబ్బందికి శిక్షణ అందించాలని తెలిపారు. ధాన్యం సేకరణకు సంబంధించి ఇ-క్రాప్, వాహనాలు గుర్తింపు రిజిస్ట్రేషను వివరాలను ప్రతిరోజు నివేదించాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో సివిల్ సప్లయి జిల్లా మేనేజరు ఐ. రాజేశ్వరి, జిల్లా సప్లయి అధికారి సూర్యప్రకాశరావు, వ్యవసాయశాఖ, మార్కెటింగ్, రవాణాశాఖల అధికారులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

మహేశ్వరి అవతారంలో రాజశ్యామల అమ్మవారు



దైవం రాజశ్యామల అమ్మవారి నిజరూపానికి స్వాత్మానందేంద్ర స్వామి పంచామృతాలతో విశేషంగా అభిషేకం నిర్వహించారు. అంతకుముందు పీఠ ప్రాంగణంలోని దేవతామూర్తుల ఆలయాలను సందర్శించారు. అలాగే శమీవృక్షం చుట్టూ ప్రదక్షిణ చేసారు. రామాయణ వైశిష్ట్యాన్ని టీటీడీ పండితులు డాక్టర్ ధూళిపాళ ప్రభాకర కృష్ణమూర్తి ప్రవచనం ద్వారా వివరించారు.

స్వరూపానందేంద్రను కలిసిన సంస్కృత పండితులు పదో తరగతిలో సంస్కృత భాషను ప్రత్యేక బోధనాంశంగా గుర్తించేలా కృషి చేయాలని సంస్కృత పండితులు విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములను కోరారు. సంస్కృత భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పండితులు సోమవారం విశాఖ శ్రీ శారదాపీఠానికి వెళ్ళారు. పీఠాధిపతులను కలిసారు. పీఠాధిపతుల చొరవతో ఎస్ఎస్సీ పరీక్షల్లో వంద మార్కులకు ప్రశ్నపత్రాన్ని రూపొందిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ జీఒను ఏడాది కాలానికే పరిమితం చేసారని, ప్రతిఏటా ఇదేవిధంగా పరీక్షలు జరిపేలా. చూడాలని విజ్ఞప్తి చేసారు. సంస్కృత భాషకు ప్రాధాన్యత కొరవడుతోందని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ పరిస్థితుల్లో ఎస్ఎస్సీ స్థాయిలోనే ప్రత్యేక బోధనాంశంగా గుర్తిస్తే కొంత మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈమేరకు ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేసేలా ప్రభుత్వంతో చర్చించాలని కోరారు. సంస్కృత పండితుల విజ్ఞాపనపై సానుకూలంగా స్పందించిన స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు ప్రభుత్వంతో చర్చిస్తామని హామీనిచ్చారు.

ఇన్ఫోసిస్ డెవలప్మెంట్ సెంటర్ను ప్రారంభించిన సీఎం

పూర్తిచేసుకుని వస్తున్నారు. వీటితో పాటు ఐఐఎం, నేషనల్ లా యూనివర్సిటీ వంటి అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలు కూడా విశాఖపట్నంలో ఉన్నాయి. ఇది విశాఖపట్నం సొమ్మర్థం. ఇక్కడే ఐఐసీ, దాదాపు 20వేల నేవల్ అధికారుల కుటుంబాలతో కూడిన ఈస్టర్న్ నేవల్ కమాండ్ వంటి పబ్లిక్ సెక్టార్ సంస్థలు కూడా ఉన్నాయి. తీరప్రాంత ఆధారిత మౌళిక సదు పాయాలు, విశాఖపట్నం, గంగవరం లలో రెండు బలమైన పోర్టులు కూడా ఉన్నాయి. వీటితో పాటు త్రికాకుళంలో కూడా మూడో పోర్టు వస్తుంది. కేవలం మరో రెండేళ్లలోనే ఇక్కడ అత్యంత సుందరమైన అంతర్జాతీయ పౌర విమానాశ్రయం అందుబాటులోకి రాబోతుంది.

మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే నేను కూడా త్వరలోనే విశాఖకు షిఫ్ట్ అవుతాను. మా అధికారులు కార్యాలయాలు, ఇతర అంశాలకు సంబంధించిన ఏర్పాట్లలో ఉన్నారు. ముఖ్యమంత్రితో పాటు సీఎంఓ కార్యాలయ అధికారులు, ఇతర సిబ్బంది అంతా ఇక్కడికే వస్తారు. డిసెంబరులోపు విశాఖకు మారుతాం. నేను కూడా విశాఖలోనే నివాసం ఉంటాను.

టయర్ వన్ నగరంగా ఎదగడానికి ఈ రకమైన తోడ్పాడు విశాఖనగరానికి అవసరం. ఆ రకమైన తోడ్పాటునుం ఇన్ఫోసిస్ అందించగలదని నేను బలంగా నమ్ముతున్నాను. 3.28 లక్షల మంది ఉద్యోగులు, 18.5 బిలియన్ డాలర్ల రెవెన్యూ సామర్థ్యంతో ఉన్న ఇన్ఫోసిస్తో పాటు, టీసీఎస్, విప్రో వంటి సంస్థలు ఏ నగరం యొక్క ఐటీ స్వరూపాన్ని, ముఖచిత్రాన్ని అయినా పూర్తిగా మార్చివేస్తాయి. ఇప్పుడు ఇన్ఫోసిస్ వస్తుంది. రానున్న రోజుల్లో మిగిలిన ఐటీ కంపెనీలు కూడా ఆ జాబితాలో చేరనున్నాయి. విశాఖలో అదానీ డేటాసెంటర్ కూడా రాబోతుంది.ఇంటర్నెట్ కేబుల్ మనకు ఎక్స్క్లూసివ్గా సింగ్పూర్ నుంచి వస్తుంది. రాబోయే రెండేళ్లలో డేటా సెంటర్ రానుంది. క్లౌడింగ్తో పాటు ఐటీ రంగంలో చాలా మార్పులు రానున్నాయి. ఇవన్నీ సాకారం కానున్నాయి. ఇప్పటికే ఇన్ఫోసిస్ వచ్చింది.

నిలంజన్, నీలాద్రిప్రసాద్, సురేష్, రఘు వంటి ఐటీ నిపుణులతో మాట్లాడిన తర్వాత వీళ్లంతా కచ్చితంగా ఒకరోజు విశాఖ ఐటీలో అద్భుతాలు సృష్టిస్తారని బలంగా నమ్ముతున్నాను. నాకు ఆ నమ్మకం ఉంది. ఇవాళ 1000 మందితో ఇక్కడ ప్రారంభం అయిన ఇన్ఫోసిస్ రానున్న రోజుల్లో మరింత విస్తరించాలని ఆకాంక్షిస్తున్నాను. నేను కచ్చితంగా చెప్పగలను విశాఖ కలలను సాకారం చేసే లక్ష్యంగా నిలుస్తుంది. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో, ఇన్ఫోసిస్తో కలిసి విశాఖ ఐటీ రంగంలో బహుముఖ ప్రగతిని సాధిస్తుంది. అందరికీ హృదయపూర్వక అభినందనలు.

మీకు మరొక్కసారి హామీ ఇస్తున్నా ఏ అవసరం ఉన్నా మేం కేవలం ఒక్క ఫోన్ కాల్ దూరంలోనే ఉంటాం. దీన్ని దృష్టిలో పెట్టుకొండి. మీకు ఏ అవసరం వచ్చినా మీకు అండగా నిలబడతాం అని సీఎం ప్రసంగం ముగించారు.

కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, వైద్యారోగ్య శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి విడదల రజిని, నగర మేయర్ గొలగాని హరివెంటక కుమారి, స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తి.తి.దే. మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇన్ఫోసిస్ కంపెనీ సీఎఫ్వో నిలంజన్ రాయ్, ప్రసిడెంట్ నీలాద్రి ప్రసాద్ మిశ్రా, ఎంపీ ఎం.వి.వి. సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సి.ఎం. సాయికాంత్ వర్మ ఇతర ప్రముఖులు, కంపెనీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

అష్టటివరకు పీటీ వారెంట్‌పై విచారణ వద్దు

కింద నోటీసులు ఇచ్చామని సీబీడీ నివేదించడంతో ఈ పిటిషన్లను హైకోర్టు డిస్పోజ్ చేసింది.

ఇక తనపై మోపిన కేసులు కొట్టేయాలని కోరుతూ చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై మంగళవారం మధ్యాహ్నం సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది.

బీచ్ క్లీనింగ్ మిషన్ వాహనాలను ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి

తొలగించి తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో పరుశుభ్రపరుస్తుందని ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, జిఎంఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ, పామ్ బెక్ సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మునిసిపల్ శాఖా మంత్రి అదిమూలపు సురేష్, ఐటి శాఖా మంత్రి గుడివాడ అమర్ నాథ్, జిల్లా ఇన్చార్జ్ మంత్రి విడదల రజిని, ఉమ్మడి జిల్లా సమన్వయకర్త వి.వి.సుబ్బారెడ్డి, నగర మేయర్ గోలగాని హరి వెంకట కుమారి, శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వాసుపల్లి గణేష్ కుమార్, ఎం.ఎల్.సి. లు వరుదు కళ్యాణి, పంశిక్రష్ణ యాదవ్, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వై శ్రీలక్ష్మి, పామ్ బెక్ సంస్థ మేనేజర్ పంకజ్‌మల్ హెూత్ర, జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున, జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ, నెడ్క్యాప్ చైర్మన్ కె కె రాజు, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, ఇతర ఉన్నత ధికారులు, పలువురు వైఎస్ఆర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిఠారి సీరియల్ మర్డర్ కేసుల్లో అల్లాబాద్ హైకోర్టు సంచలన తీర్పు- ఉరి శిక్ష రద్దు!

పెండింగ్‌లో లేనందువల్ల త్వరలో వీరు జైలు నుంచి విడుదలకనున్నారు. తాజా తీర్పుకు సంబంధించిన వివరణాత్మక తీర్పు తర్వాత అందుబాటులోకి వస్తుందని పంధేర్ తరపు న్యాయవాది మనిషా భండారీ మీడియాకు తెలిపారు. కాగా 2006లో ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలోని నిఠారీలోనున్న మొనిందర్ సింగ్ పంధేర్ నివాసంలో అనేక మానవ అవశేషాలు వెలుగు చూశాయి. నిఠారి ప్రాంతంలోని పంధేర్ ఇంటి లోపల ఉన్న పెరట్లోని కాలువలో 8 మంది పిల్లల అస్థిపంజరాలు, ఇతర వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పిల్లలను మభ్యపెట్టి ఇంట్లోకి రప్పించి వారిని అత్యాచారం చేసి, హత్య చేశారనేది ప్రధాన ఆరోపణలు.

ఆ ప్రాంతంలో తప్పిపోయిన పిల్లలు, యువకులను అపహరించి సాక్షాధారాలు దొరకుండా నరికి కాలువలో పడేసినట్లు సీబీఐ ఆరోపించింది. ఈ నేరాల కింద పంధేర్, కోలీపై కేసులు నమోదయ్యాయి. అంతేకాకుండా వీరిద్దరిపై నరమాంస భక్షకులుగా ఆరోపణలు వచ్చాయి. కోలీపై మొత్తం 16 కేసులు నమోదు కాగా వాటిల్లో 12 కేసుల్లో ట్రయల్ కోర్టులు మరణ శిక్ష విధించాయి. పంధేర్‌కు కూడా ట్రయల్ కోర్టులు 2 కేసుల్లో మరణశిక్ష విధించాయి. వీరికి విధించిన మరణ శిక్షను సవాల్ చేస్తూ అలహాబాద్ హైకోర్టు అప్పీల్ చేసుకోగా.. వారిని నిర్దోషులుగా ఈ రోజు కోర్టు ప్రకటించింది.

విశాఖ సమాచారమ్

మంగళవారం 17-10-2023

వయసు విశేషాలు

అరవై ప్లస్ వయస్సు గురించి ఇటీవలే ఓ సర్వేలో తేలిన విషయాలు..

11% శాతమే 60 దాటుతున్నారు

7% శాతం మాత్రమే 65 దాట 70కి రీచ్ కాగలుగుతున్నారు

5% శాతం మాత్రమే 80కి రీచ్ కాగలుగుతున్నారు

3% శాతం మాత్రమే 80 దాటగలుగు తున్నారు

అధిక మరణాల సంఖ్య 70-80 మధ్యనే ఉంటోంది

50-55 దాటినవారు కూడా ఈ డేటాని గమనించాలి

ఐనా వర్రీ ఫ్రీ & టెన్షన్ ఫ్రీ లైఫ్ కి ఈ సింపుల్ సూత్రాలు పాటించండి

1) సంతోషమే సగం బలం ఎప్పుడూ ఆనందంగా ఉండే ప్రయత్నం చేయండి.

2) కోపం, ద్వేషం, ఆవేశం, అహంకారం ఈ దుష్టచతుష్టయాన్ని వదిలేయండి.

3) స్వీట్ & సాల్ట్ బాగా తగ్గించేయండి.

4) ఇంట్ల ఇంటిలోపు, ఇష్ట దైవం పై నమ్మకం పెంచుకోండి.

5) కడుపులో ఎప్పుడూ మంచి నీరు ఉండేలా చూసుకోండి. యూరినేషన్ ఐన తరువాత ఓ అరగ్లాసు మంచి నీళ్ళు తాగడం మరువకండి.

6) వ్యాయామం, వాకింగ్, సైక్లింగ్, సమయం క్రమం తప్పకుండా ఏటిలో ఒకటి రెండు చేస్తుండండి.

7) అరగంట కోసారి కదలిక ఉండేలా చూసుకోండి.

8) ఈట్ టు లివ్, పిండి పదార్థాలు తగ్గించి ప్రొటీన్లు విటమిన్లు ఎక్కువగా తీసుకోండి.

9) కాఫీ ఐనా టీ ఐనా రోజుకి మూడు సార్లు మించకుండా తీసుకోండి (అలవాటు ఉంటేనే).

10) మోహాలు, వ్యామోహాలు వదిలేయండి.

11) ఆరోగ్యం సహకరించినంత వరకు సంవత్సరానికి రెండుసార్లు ఊళ్ళకి యాత్రలకి వెళుతుండండి. ఫారిన్ టూర్స్ తగ్గించండి.

12) ఎవరినీ విమర్శించకండి మరియు ద్వేషించకండి.

13) పిల్లలు పెద్ద వాళ్ళయ్యారు గనుక వారి విషయంలో జోక్యం చేసుకోకండి. అడిగితేనే సలహాలు సూచనలు ఇవ్వండి.

14) అందుబాటులో ధ్యాన కేంద్రాలు ఉంటే వెళుతుండండి.

15) బిగుతుగా ఉండే బట్టలు వేసుకోకండి.

16) ఉన్న అభిరుచులను (హాబీలు) పెంచుకోండి. మెదడుకు పదును పెట్టే క్రాస్ వర్డ్ పజిల్స్, సుడోకు, చేస్తుండండి.

17) మనసుకు నచ్చిన పుస్తకాలు చూడండి/చదవండి.

18) పాస్పోర్ట్ లేకుండా మెట్లు ఎక్కడం దిగడం చేయవద్దు. ఎస్కలేటర్లు వాడవద్దు.

19) హెల్త్ చెకప్లు క్రమం తప్పకుండా చేసుకుంటూ వైద్యుల సలహాలు పాటిస్తుండండి.

20) ఓల్డ్ మెమోరీస్ గుర్తు చేసుకుంటూ మీ వయసువారితో షేర్ చేసుకుంటుండండి.

21) చిచరిగా ఎప్పుడూ పాజిటివ్ దృక్పథం తోనే ఉండండి.

ఇవి మనో వైద్యులు అందించిన సూత్రాల సంకలనం.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

ఇ-టెండర్ ప్రకటన నెం. ETCECONIVSKP 2023046, తేదీ. 06.10.2023

పని పేరు: ఓర్ ఎక్స్‌టెండ్ కాంట్రాక్ట్ (OEC)-సింహాచలం నార్త్ (SCMN) డబ్బింగ్ ప్రాతిపదికన: తక్షణ కాంట్రాక్ట్ రైల్వే వాల్లేరు డివిజన్ నందు ఓర్ ఎక్స్‌టెండ్ కాంట్రాక్ట్ (OEC)-సింహాచలం నార్త్ (SCMN) డబ్బింగ్ ప్రాతిపక్షపు పట్ట ఎర్త్ వర్క్స్, ఫౌన్డేషన్, ఇంజాంకేట్‌మెంట్, స్లోపుకు సంరక్షణలు, మేజర్ వంతెనలు, క్రెయిన్స్, రక్షణ పనులు నిర్వర్తించుట, సిగ్నల్ కాన్వాస్/S&T గుమటీలు, టవర్ వాగ్స్ షెడ్, పైల్ టవర్ బ్రిడ్జి, నిర్మించుట, ప్రస్తుతమున్న రహదారులు/పట్టణాలు పరిరక్షించుట, పిఎస్ పనులు నిర్వర్తించుట, రైల్ క్రాసింగ్స్ వద్దగేట్, పెట్రోల్, కంకర సరఫరాలు, పిఎస్ మెటీరియల్స్, పట్టాలా రవాణా చేయుట మరియు జనరల్ అనుబంధ పనులు నిర్వహించుట మరియు ఎలక్ట్రికల్, OHE, PSI & జనరల్ పనులు నిర్వర్తించుట మరియు ఇన్ ప్లాంటింగ్ S&T గేర్లు మరియు కేబుల్స్ యొక్క యుటిలిటీ షిఫ్టింగ్ నిర్వహించుట.

మొత్తం పని బడ్జెట్ రూ 3381.08 లక్షలు, బయానా: రూ 18,40,000/-.

పని పూర్తి చేయు కాలం: 18 (పద్నాలుగు) నెలలు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 06.11.2023 కు 1200 గంటలు.

కుదిరిన సంప్రదింపుల మేరకు టెండర్ తర్వాత ఇ-టెండర్లు సంబంధించి (కోట్స్) / రేట్లపై / టెక్నిక్ కోడ్ సమయాన తమ సంస్థ లేదా టెండర్ ఫైల్ చేసిన సంస్థలో అందుబాటు ఎంపానెల్డ్ లిస్టులో ఉండేలా చూడవలసినది. అట్టి అన్ని మార్పులతో అవసరి చెల్లింపు కాగితాలు పరిశీలించడమైనది మరియు బిడ్డింగ్ పని తీసుకు రేట్లుదాన్ని మార్పుచేయడమైనది. ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండర్ కాన్వాస్‌మెంట్ పోర్టల్ http://www.ireps.gov.in నందిలో కలదు గమనించగలరు.

హామీ: ఈ టెండరుకు సంబంధించిన మార్పులు/ వివరణ జారీ చేయబడినదేమో తెలుసుకోవడానికి టెండరు మూసివేసే తేదీకి 15 (పదిహేను) రోజులు ముందు వెబ్సైట్‌లో మరికొంత చూడవలసినదిగా టెండరుదారులను కోరుచున్నాము. టెండరుదారులు అర్హత కలిగి ఉండాలి. టెండర్ పత్రాలు జారీ అయినవారు మరియు IREPS వాళ్ళతో నందు తప్పనిసరిగా నమోదు అయినవారు అంటారు. అట్టి టెండరుదారులు అర్హత మార్పులేవి ఉన్నా టెండర్‌కు అనుమతి.

టెండరుదారులు యొక్క అట్టి మార్పులను టెండరుదారులు బాధ్యతా పరంగా మరియు అవసరమైన టెండరు మార్పులను అట్టి యొక్క తేదీకి 15 (పదిహేను) రోజులు ముందు వెబ్సైట్

తీవ్రమైన మెడ నొప్పి కూడా క్యాన్సర్ సంకేతం కావొచ్చు..!

భరించలేని, నిరంతర మెడ నొప్పి నేడు చాలా మంది బాధపడుతున్న ఆరోగ్య సమస్య. యువకుల నుంచి వృద్ధుల వరకు చాలా మంది మెడనొప్పితో బాధ పడుతున్నారు. మెడ నొప్పి అనేక కారణాల వల్ల వస్తుంది. కారణాన్ని బట్టి మెడ నొప్పి కొన్ని రోజుల నుండి సంవత్సరాల వరకు ఉంటుంది. కండరాల ఒత్తిడి, ఒకేచోట కదలకుండా చేసే పని, ఒత్తిడి వంటి అనేక కారణాల వల్ల మెడ నొప్పి వస్తుంది. అయితే, నెక్ క్యాన్సర్ కూడా నిరంతర మెడ నొప్పికి కారణం కావొచ్చు అంటున్నారు. మెడ నొప్పి, నెక్ క్యాన్సర్ మధ్య సంబంధాన్ని పరిశీలించినట్లయితే మెడ నొప్పి కూడా మెడ క్యాన్సర్ లక్షణం అని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అయితే, ఇది చాలా అరుదు. మెడ క్యాన్సర్‌ను 'హెడ్ అండ్ నెక్' క్యాన్సర్ అంటారు. ఈ క్యాన్సర్ మొదట నోరు, నాలుక, గొంతు, పెదవులు, లాలాజల గ్రంథి, ముక్కు, చెవులను ప్రభావితం చేస్తుంది. అందుకే దీన్ని 'హెడ్ అండ్ నెక్ క్యాన్సర్' అంటారు.

ప్రభావిత అవయవాన్ని బట్టి లక్షణాలు మారవచ్చు. ధూమపానం, మద్యపానం, హ్యూమన్ పాపిల్లోమావైరస్ ఈ క్యాన్సర్‌కు ప్రధాన కారణాలు. గొంతు నొప్పి, దీర్ఘకాలిక గొంతు నొప్పి ప్రధాన లక్షణాలు. వాయిస్‌లో మార్పులు, ఆహారాన్ని మింగడంలో ఇబ్బంది కూడా లక్షణాలు. అలాగే, వారాలు గడిచినా మానని నోటిలో పుండ్లు, నోటిలో లేదా మెడలో గడ్డలు, చిగుళ్ళలో రక్తం కారడం, నోరు తెరవడంలో ఇబ్బంది, నాలుక, బుగ్గలు రంగు మారడం, ఊపిరి ఆడకపోవడం, మాట్లాడలేకపోవడం, తలనొప్పి, వాపు. ముఖం, మెడ వాపు, మెడ నొప్పి, ముక్కుపుడకలు, చెవి నొప్పి మొదలైనవి. మీకు ఈ లక్షణాలు ఏవైనా ఉంటే, మీకు వ్యాధి ఉందని భావించకుండా వైద్యుడిని సంప్రదించాలి.

మొదట, మీ మెడ నొప్పి క్యాన్సర్ కంటే ఇతర సాధారణ కారణాల వల్ల కావచ్చునని అర్థం చేసుకోండి. కంప్యూటర్‌ను ఎక్కువగా ఉపయోగించడం, బరువైన బ్యాగ్‌లు ధరించడం, కండరాల ఒత్తిడి మరియు మానసిక ఒత్తిడి మెడ నొప్పికి కారణమవుతాయి. అయితే, మీరు నిరంతరంగా, ఎడతెగని మెడ నొప్పిని అనుభవిస్తే మాత్రం వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

మీరు కూర్చునే భంగమ తప్పుగా ఉంటే ఈ సమస్యలు వస్తాయ్ జాగ్రత్త

ఈ రోజుల్లో కూర్చుని చేసే ఉద్యోగాలు ఎక్కువయ్యాయి. గంటల తరబడి ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్ల ముందే గడిపేస్తున్నారు. పనిపూర్తైతే మొబైల్ ఫోన్ ముందేసుకుని కూర్చుంటున్నారు. అయితే, గంటల కొద్దీ కంప్యూటర్ల ముందు, మొబైల్ల ముందు కాలం గడిపేస్తే మనం కూర్చునే భంగిమ మీద కూడా ప్రభావం పడుతుందని అంటున్నారు. ఇది, మీ మొత్తం ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. పేలవమైన భంగిమ ఉంటే వెన్నెముక, మెడ ఎముకలపై చెడు ప్రభావం పడుతుందని అంటున్నారు. ఈ రోజు ప్రపంచ వెన్నెముక దినోత్సవం. ప్రతి ఏడాది అక్టోబర్ 16న దీన్ని నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో, మీరు సరైన భంగిమలో కూర్చోకపోతే మీ ఆరోగ్యం ఎలా ఎఫెక్ట్ అవుతుందో ఈ స్టోరీలో చూద్దాం. వీపు కండరాలు, మోకాళ్ల వెనకుండే కండర బంధనాల వంటివన్నీ మనకు తెలియకుండానే శరీర భంగిమను కాపాడుతుండటం. ఒకవైపు ఎముకలు శరీరాన్ని నిటారుగా నిలబెడుతుంటే మరోవైపు కండరాలు, కండర బంధనాలన్నీ వాటికి దన్నుగా నిలుస్తూ గురుత్వాకర్షణ శక్తి ప్రభావాన్ని తట్టుకునేలా సహకరిస్తుంటాయి.

తప్పు భంగిమలో కూర్చోవడానికి కారణాలు: ఎక్కువసేపు కూర్చోవడం, సరికాని ఎర్గోనామిక్స్, కండరాల బలహీనత, కాలక్రమేణా ఏర్పడిన స్లాచింగ్ లేదా హంచింగ్ వంటి అలవాట్లు.

ఆఫీసుల్లో ఎక్కువసేపు కూర్చొని పనిచేయటం కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్లలో అదే పనిగా తలదూరుస్తుండటం.

స్పాండిలైటిస్: పేలవమైన భంగిమ స్పాండిలైటిస్ సమస్యకు దారితీస్తుంది. మీరు తరచు సరైన భంగిమలో కూర్చోకపోతే వెన్నెముక వాపు వస్తుంది, ఇది దీర్ఘకాలిక వెన్నునొప్పి, దృఢత్వాన్ని కలిగిస్తుందని అంటున్నారు. మెడ, వెన్ను అదేపనిగా ముందుకు వంగిపోయినట్లయితే శరీర భంగిమ దెబ్బతిని రకరకాల సమస్యలు తలెత్తుతాయి. కటి భాగంలో నొప్పి, వీపు బిగుసుకుపోవటం, వెన్నెముక బలహీనపడటం, నొప్పి వంటి ఇబ్బందులు మొదలవుతాయి.

మైగ్రేన్ సమస్య తలెత్తుతుంది: తప్పు భంగిమలో కూర్చుంటే మెడ కండరాలను దెబ్బతీస్తుంది. ఇది టెన్షన్ తలనొప్పి, మైగ్రేన్ తలనొప్పులకు కారణం అవుతుంది. చాలా సందర్భాలలో పురై పునాదిలో నెప్పి వచ్చే అవకాశం ఉంది. కొన్నిసార్లు, ముఖం, నుదిటిపై కూడా నొప్పి రావచ్చు.

మెడ, వెన్ను నొప్పి: ఎక్కువసేపు మెడ, వెన్నెముక వంచి కూర్చుంటే వెన్నెముకపై ఒత్తిడి పెరుగుతుంది. దీని కారణంగా మెడ, వీపు భాగాలలో దీర్ఘకాలిక నొప్పి, అసౌకర్యానికి కారణం అవుతుంది.

కార్పల్ టన్నెల్ సిండ్రోమ్: పని చేసేప్పుడు మణికట్టు, చేతిని సరిగ్గా ఉంచకపోతే మధ్యస్థ నాడి కుదింపునకు గురవుతుంది. దీని కారణంగా చేతి, మణికట్టులో తిమ్మిరి, నొప్పికి కారణం అవుతుంది.

టెండినిటిస్: తప్పు భంగిమలో కూర్చుంటే స్నాయువుల వాస్తాయి. టెండినిటిస్ గాయాలకు దోహదపడుతుంది.

కొబ్బరిని కూరల్లో వేయడం ఆరోగ్యానికి మంచిదేనా

సాధారణంగా కొబ్బరినూనె ఆరోగ్యానికి మంచిది. కేరళ ప్రజలు దీనిని ఎక్కువగా వాడతారు. అయితే, దీనిని వాడడం మంచిది కాదని కొంతమంది భయపడతారు. అందులో నిజం ఉందా లేదా తెలుసుకోండి.

ఆరోగ్యానికి కొబ్బరి: కొబ్బరి ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని తక్కువగా వాడాలి. కొబ్బరి కూరల్లో వేస్తే బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంది. ఇందులో పీచు పదార్థం ఉంటుంది. అది ఆరోగ్యానికి చాలా మంచిది. కొబ్బరి పాలలో యాంటీ ఆక్సిడెంట్ అందించే లారిక్ యాసిడ్ కూడా ఇందులో ఉంటుంది. కానీ, కొబ్బరిని పాలలా చేసినప్పుడు ఫైబర్ తగ్గుతుంది.

కోకనట్ జ్యూస్: కూల్ కూల్‌గా కోకనట్ జ్యూస్ తాగేద్దాం.

ఎలా వాడాలి: కొబ్బరిని ఫ్రై చేసి తినడం మంచిది కాదు. ఎందుకంటే కొబ్బరిని వేడి చేసినప్పుడు అందులోని సుగంధ పాలీసైక్లిక్ హైడ్రో కార్బన్స్ ఏర్పడతాయి. కొబ్బరిని కాల్చిన పుడు ఎర్రగా అయి పోతుంది. దీని వల్ల అసిడిటీ, గుండెల్లో మంట, పేగు సమస్యలు వస్తాయి.

కొబ్బరి తురుము, పాలు: కొబ్బరి తురుము వేసినా పాలను తక్కువగా వేయడం మంచిది. ఇది శరీరానికి శక్తిని అందించగలదు. ఇందులో మాంగనీస్, సెలీనియంలు ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఆరోగ్యకరమైన ఆహారం కూడా. ఇది చెడు కొలెస్ట్రాల్‌ని పెంచి మంచి కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తుంది కాబట్టి, ఇందులోని కొవ్వు వల్ల కడుపు నిండిన ఫీలింగ్ ఉంటుంది. ఇక కొబ్బరి పాలు, కొబ్బరితో వుడ్ చేసి తింటే త్వరగా ఆకలి అవుతుంది. కాబట్టి, దీన్ని తక్కువగా తీసుకోవాలి. దీంతో త్వరగా బరువు తగ్గుతారు.

మొత్తంగా: మొత్తంగా కొబ్బరి ఆరోగ్యానికి మంచిది. అలా అని ఎక్కువగా తినడం, ఫ్రై చేసి తినడం అంత మంచిది కాదు. కొద్ది పరిమాణంలో అది కూడా ఆలాగే తినడం మంచిది. దీనిని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి.

మీ గుండె ఆరోగ్యాన్ని రక్షించే ఆహారాలు

గుండె మన శరీరంలో ముఖ్యమైన భాగం. గుండెను జాగ్రత్తగా కాపాడు కుంటేనే మనం జీవించగలం. పేలవమైన జీవనశైలి, చెడు ఆహార అలవాట్లు గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. అనేక పోషకాలు గుండె పనితీరుకు మద్దతు ఇస్తాయి, వాటిలో పొటాషియం ఒకటి. గుండె సక్రమంగా పని చేయడానికి పొటాషియం సహకరిస్తుంది. రక్తం లోని పొటాషియం గుండె వేగాన్ని క్రమబద్ధీకరించడంలో సహాయ పడుతుంది. రక్తపోటును కంట్రోల్‌లో ఉంచుతుంది. పొటాషియం కండ రాలు, గుండె సంకోచాలను కూడా నియంత్రిస్తుంది. మన శరీరంలో పొటాషియం స్థాయిలు తక్కువైతే బలహీనత, కండరాల తిమ్మిరి, క్రమరహిత హృదయ స్పందన, పేలవమైన జీర్ణక్రియ, తిమ్మిరి వంటి సమస్యలు ఎదురవుతాయి. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ పొటాషియం రిచ్ ఫుడ్స్, సోడియం తక్కువగా ఉండే ఆహారం హైపర్‌టెన్షన్ తగ్గిస్తాయి, గుండె సమస్యలు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మీ గుండె ఆరోగ్యాన్ని రక్షించే పొటాషియం రిచ్ ఫుడ్స్ ఇవే.

అరటిపండ్లు: అరటిపండ్లలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఏడాది పొడవునా అరటిపండ్లు సులభంగా లభిస్తాయి. మామూలు సైజు అరటిపండు ఒకటి తిన్నా రోజుకు అవసరమైన పొటాషియంలో 9% లభించినట్టే. అందుకే అరటిపండ్లు ఎక్కువగా తినేవారికి గుండెజబ్బు ముప్పు 27% తక్కువని అధ్యయనాలు పేర్కొంటున్నాయి. రోజూ అరటిపండ్లు తింటే విటమిన్ సి, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు మన శరీరానికి అందుతాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తాయి.

డ్రైడ్ ఆప్రికాట్స్: డ్రైడ్ ఆప్రికాట్స్ మన ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు అందిస్తాయి. ఎండిన ఆప్రికాట్స్ రోజూ తీసుకుంటే కంటి ఆరోగ్యాన్ని, జీర్ణశక్తిని, చర్మ ఆరోగ్యాన్ని పెంచుతుంది, బరువును తగ్గిస్తుంది. వీటిలో పొటాషియం, ఐరన్, బీటా కెరోటిన్, ఫైబర్‌తో పాటు విటమిన్ సి ఉంటుంది. మీ సాయంత్రం స్నాక్స్‌లో ఎండిన ఆప్రికాట్‌లను తీసుకోండి.

పాలకూర: పాలకూరలో పొటాషియం అధికంగా ఉంటుంది. దీంతో పాటు దాదాపు 13 రకాల యాంటీ యాక్సిడెంట్లున్నాయి. ఇవి ఫ్రీరాడికల్స్ నుంచి గుండెను రక్షిస్తాయి. పాలకూరలో ఇందులో విటమిన్ ఎ, బి, సి, కె, జింక్, మెగ్నీషియంతోపాటుగా ఐరన్ శాతం కూడా ఎక్కువే. ఇది రక్తహీనత రాకుండా చూస్తుంది. దీనిని సలాడ్‌లు, స్మూతీస్, కూరల్లో యాడ్ చేసుకోవచ్చు.

ఆరెంజ్: కమల పండులో విటమిన్ సి, పొటాషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. నారింజలోని యాంటీ ఇన్ఫమేటరీ గుణాలు శరీరంలోని వాపును తగ్గిస్తాయి. మీరు తరచు ఆరెంజ్, ఆరెంజ్ జ్యూస్ తీసుకోవచ్చు. వేరుశెనగ, బంగాళ దుంప, టమాటా, అవిసె గింజల్లోనూ పొటాషియం సమృద్ధిగా లభిస్తుంది.

బియ్యం కడిగిన నీళ్లతో మెరిసే సౌందర్యం

దుమ్ము- ధూళి, కాలుష్యం, మేకప్ కారణంగా చర్మ ఆరోగ్యం మరింత దిగజారిపోతుంది. చర్మ సంరక్షణలో బియ్యం నీళ్లు ప్రభావవంతంగా పనిచేస్తుంది. రైస్ వాటర్ 'ఫేస్ వాష్' ప్రస్తుత కాలంలో ట్రెండింగ్‌లో ఉంది. బియ్యం కడిగిన నీళ్లు చర్మానికి సహజమైన క్లెన్సర్‌గా పనిచేస్తుంది.

మార్కెట్లో దొరికే ప్రసిద్ధ బ్రాండ్ల రైస్ వాటర్ ఫేస్ వాషలను కొనుగోలు చేసే బదులు ఇంట్లోనే సహజంగా తయారు చేసుకోవచ్చు. ఇంట్లో రోజూ అన్నం వండేందుకు బియ్యం కడుగుతుంటారు. ఈ నీళ్లలో అమినో యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్ వంటి అనేక మినరల్స్ ఉంటాయి. ఇది చర్మ ముడతలు, ఫైన్ లైన్లను తొలగిస్తుంది. అలాగే చర్మాన్ని బిగుతుగా కూడా చేస్తుంది.

బియ్యం కడిగిన నీళ్లు చర్మాన్ని శుభ్రపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది చర్మంపై పేరుకుపోయిన మేకప్, నూనెలను తొలగిస్తుంది. చర్మం pH స్థాయిని కూడా క్రమబద్ధీకరిస్తుంది.

సీజన్ మారే సమయంలో గాలిలో తేమ క్రమంగా తగ్గుతుంది. ఫలితంగా చర్మం పొడిబారవచ్చు. కానీ బియ్యం నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకోవడం వల్ల చర్మం తేమగా ఉంటుంది. పొడి చర్మానికి క్లెన్సర్‌గా బియ్యం కడిగిన నీళ్లు ఉపయోగపడతాయి.

ప్రతి రోజు బియ్యం నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోవచ్చు. చర్మ సంరక్షణలో ఇది ఆరోగ్యకరమైన పద్ధతి. బియ్యం కడిగిన నీళ్లు చర్మంపై సహజమైన క్లెన్సర్‌గా పనిచేస్తుంది. దీనిని ఎలా వినియోగించాలంటే ముందుగా బియ్యాన్ని కడిగి నీళ్లను స్ప్రే బాటిల్ నింపుకోవాలి. బియ్యం కడిగిన నీటిని టోనర్ లాగా ముఖంపై స్ప్రే చేసుకోవాలి. తర్వాత కాటన్‌బాల్‌తో ముఖాన్ని తుడుచుకోవాలి. ఇది చర్మ ఉపరితలంపై పేరుకుపోయిన మురికి, మేకప్, నూనెలను శుభ్రపరుస్తుంది.

ఆకలి వేయట్లేదా? ఇష్టమైన ఫుడ్ కూడా తినాలనిపిచ్చట్లేదా? మీ లివర్ సమస్యలో ఉన్నట్లే

లివర్ మన శరీరంలో అతిపెద్ద అవయవం, అంతేకాదు కీలకమైనది కూడా. లివర్ మన శరీరంలో 500 పైగా పనులు నిర్వహిస్తుంది. ఇది మన శరీరం నుంచి విషాన్ని, హానికరమైన పదార్థాలను తొలగిస్తుంది. మన శరీరంలోని జీర్ణకోశ నాళం నుంచి వచ్చే రక్తాన్ని లివర్ ఫిల్టర్ చేస్తుంది. ఆహారం జీర్ణం చేయడానికి లివర్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఫ్యాటీ యాసిడ్స్ జీర్ణం కావడానికి సహాయ పడుతుంది. ఆహారం జీర్ణం అయిన తర్వాత హార్మోన్, ఎంజైమ్, ప్రోటీన్, కొలస్ట్రాల్‌ను తిరిగి శరీరానికి అందిస్తుంది. లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా అవసరం. అయితే చాలా మంది దీని ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ ఉంటారు. దీని ఆరోగ్యాన్ని పట్టించుకోకపోతే తీవ్రమైన పరిణామాలకు దారితీస్తుంది. లివర్ పనితీరు మందగిస్తే మొదట్లోనే కొన్ని సంకేతాలు చూపిస్తాయి. వీటిని ప్రాథమిక దశలోనే గుర్తించి.. చికిత్స తీసుకోవడం మంచిది. మీ లివర్ ప్రమాదంలో ఉందని చెప్పే సంకేతాలు ఏమిటో చూద్దాం.?

ఆకలి మందగిస్తుంది: మీ లివర్ పనితీరు మందగిస్తే ఆకలి తగ్గుతుంది. తినే విధానంలో మార్పులొస్తాయ్, ఇష్టమైన ఆహారాలపైనా విరక్తి పుడుతుంది. జీవక్రియ, జీర్ణక్రియలో లివర్ కీలకపాత్ర పోషిస్తుంది. లివర్ ఆరోగ్యం సరిగ్గా లేకపోతే ఆహారం తినాలనే కోరిక తగ్గుతుంది. మీకూ ఈ లక్షణం ఉంటే వైద్య నిపుణులను సంప్రదించడం మేలు.

లివర్ సమస్యలు రావడానికి కారణాలు ఇవే:

వాంతులు: లివర్ సమస్యలు ఉంటే వాంతులు, కళ్లు తిరగడం, కండరాల నొప్పి వంటి సమస్యలు ఎదురవుతాయి. కాలేయం శరీరం నుంచి వ్యర్థ పదార్థాలను, టాక్సిన్స్‌ను తొలగిస్తుంది. లివర్ సరిగ్గా పనిచేయకపోతే రక్తప్రవాహంలో విష పదార్థాలు పేరుకుపోతాయ్. దీంతో వికారం, వాంతులు వంటి లక్షణాలు ఉంటాయి.

చర్మంపై బొబ్బలు, మచ్చలు: సోర్సిరియా కుటానియా టార్డా అనే సమస్య ఉంటే సూర్యరశ్మికి గురైనప్పుడు చర్మంపై బొబ్బలు వస్తాయ్. కొన్ని ప్రొటీన్లు (పోర్ఫిరిన్లు) మీ లివర్‌లో ఏర్పడి రక్తం చర్మంలోకి వెళ్లడం వల్ల ఇది సంభవిస్తుంది. ఈ ప్రొటీన్లు మీ చర్మాన్ని చాలా సున్నితంగా చేస్తాయి, ప్రత్యేకించి మీరు ఎండలో ఉన్నప్పుడు. ఈ అదనపు పోర్ఫిరిన్ చర్మంలో పేరుకుపోతుంది, ఇది చర్మాన్ని సున్నితంగా మార్చి బొబ్బలు, మచ్చలు ఏర్పడేలా చేస్తుంది.

మెడ నల్లబడిందా? ఫ్యాటీ లివర్, లివర్ పనితీరులో లోపం, శరీరంలో అధిక ఇన్సులిన్ ఉత్పత్తి అవ్వడం వల్ల ఇన్సులిన్ నిరోధకత ఎదురవుతుంది. ఇది అకాంథోసిస్ నైగ్రికన్స్‌కు దారితీస్తుంది. దీని కారణంగా మెడ నల్లబడే అవకాశం ఉంది.

రక్తం గడ్డకట్టడం: రక్తం గడ్డకట్టడానికి అవసరమైన ప్రొటీన్లను ఉత్పత్తి చేయడంలో కాలేయం కీలక పాత్ర పోషిస్తుంది. లివర్ పనితీరులో లోపం ఉంటే రక్తం గడ్డకట్టే ప్రొటీన్లను ఉత్పత్తి చేసే సామర్థ్యం తగ్గుతుంది. దీని కారణంగా చిన్న గాయాలు కూడా పెద్దగా మారతాయి. అంతేకాకుండా, గాయాల నుంచి ఎక్కువ కాలం రక్తస్రావం జరుగుతుంది.

చపాతీలు ఇలా తింటే బరువు తగ్గడం ఈజీ అవుతుంది

చపాతీని చాలా మంది డైట్‌లో తింటారు. వీటిని అన్నం బదులు ఎక్కువగా తింటారు. డైట్ చేసినప్పుడు మాత్రమే కాదు, షుగర్ ఉన్నప్పుడు కూడా వీటిని తింటారు. అయితే, మనం తయారుచేసే చపాతీలను మరింత హెల్థిగా చేయాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలా చపాతీలను తినాలో కూడా తెలిసి ఉండాలి. పూర్తి వివరాలు తెలుసుకోండి.

గోధుమ పిండి: చపాతీలను ఎక్కువగా గోధుమలతో చేస్తారు. అయితే, నేడు చాలా రెడీమేడ్ మిక్స్‌లు వస్తున్నాయి. అలా కాకుండా స్వచ్ఛమైన గోధుమలతో మీరే పిండిని పట్టించి తయారు చేయడం మంచిది. దీని వల్ల మంచి ఫైబర్, పోషకాలను ఉన్న పిండితో చపాతీ చేసుకున్న వారవుతారు.

కూరలు: అయితే, చాలా మంది కూడా చపాతీలను డైట్‌లో తింటారు. కూరల విషయానికొస్తే ఎక్కువగా నూనె వాడతారు అలా కాకుండా వీటిని సలాడ్స్‌తో తింటే చాలా మంచిది.

చికెన్ సలాడ్: చికెన్ అంటే అందరికీ ఇష్టమే. వీటిని హెల్దీగా చేస్తే మరీ మంచిది కదా. అందుకోసం ముందుగా చికెన్‌లో ఉప్పు, పసుపు, ఎండుమిర్చి వేసి ఉడికించాలి. దీని తర్వాత బోన్స్ తీసి మిక్సీలో వేసి మెత్తగా చేయండి. ఇందులో శనగల మొలకలు, ఉల్లిపాయ తరుగు, క్యారెట్, టమాట, ఉడికించిన మొక్కజొన్నలు, పాలకూర వేసి బాగా కలపాలి. ఇందులో ఉప్పు, ఆలివ్ ఆయిల్ వేసి బాగా కలపాలి. కావాలంటే నల్ల మిరియాల పొడి కూడా వేయొచ్చు. దీన్ని చపాతీతో ఎంజాయ్ చేయడమే.

వంకాయ సలాడ్: ముందుగా ఇందుగా రెండు వంకాయలని తీసుకని కాల్చండి. టమాటలు, చిన్న ఉల్లిపాయలను కూడా కాల్చండి. అయితే, కాలాక వీటిని పీల్ తీసి వాటిని చిన్న ముక్కలుగా కోయండి. ఇందులో పచ్చి మిర్చి ముక్కలు లేదా కారం వేయండి, రుచికి సరిపడా ఉప్పు, ఉల్లిపాయ తరుగు వేసి బాగా కలపండి. అంతే హెల్దీ సలాడ్ రెడీ అయినట్లే.

చపాతీలు తింటే బరువు తగ్గడం: అయితే, ఓ విషయం గుర్తుపెట్టుకోవాలి. చపాతీలు తినడం కూడా అన్నంతో సమానమే. అందుకే ఎక్కువ తినకూడదు. చపాతీల్లో ఫైబర్ ఉంటుంది. కాని, గ్లైసెమిక్ ఇండెక్స్ గోధుమల్లోనే ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, జాగ్రత్త అవసరం.

అండగా ఉంటా అధైర్య పడవద్దు

చోడవరం, (విశాఖ సమాచారమ్): బుచ్చయ్యపేట మండలం వైసిపి వర్కింగ్ ప్రెసిడెంట్, ఆర్. శివరాంపురం గ్రామ సర్పంచ్ నమ్మి అప్పలరాజు యాదవ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అప్పలరాజు స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాలలో పాల్గొనాలని తెలిపారు. అలాగే నీకు ఎటువంటి సమస్య వచ్చినా నాకు ఫోన్ ద్వారా తెలియజేస్తే నేను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

గోవాడలో ప్రారంభమైన దసరా ఉత్సవాలు

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం మండలం గోవాడ గ్రామంలో ఆదివారం దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యే ఈ సందర్భంగా చోడవరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు ఆధ్వర్యంలో ఊరేగింపుగా వెళ్లి దుర్గాదేవి అమ్మవారికి నూతన వస్త్రాలు పసుపు కుంకుమలు అందజేశారు. ఈ సందర్భంగా తొమ్మిది రోజులు అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు కుంకుమ పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మతిన భవాని భక్తులు పురప్రజలు పాల్గొన్నారు.

శ్రీ దుర్గాలమ్మ దేవస్థానంలో అమ్మవారి పాదాలు ప్రతిష్ట

చోడవరం, (విశాఖ సమాచారమ్): మాడుగుల మండలంలోని ఎం.కోడూరు గ్రామంలో సోమవారం శ్రీ దుర్గాల అమ్మవారి దేవస్థానంలో అమ్మవారి పాదాలను ప్రతిష్టించారు. గ్రామానికి చెందిన పాతాళ లక్ష్మి రావు లావణ్య దంపతులు ఆర్థిక సహాయంతో భవాని మాలధార భక్తులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో అమ్మవారి పాదాలను ప్రతిష్టించడం జరిగిందని శ్రీ దుర్గాలమ్మ ఆలయ కమిటీ తెలిపింది.

తిమిరాంలో ప్రజావేదిక

చోడవరం, (విశాఖ సమాచారమ్): మాడుగుల నియోజకవర్గం, దేవరాపల్లి మండలం, తిమిరాం గ్రామంలో బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా ప్రజావేదిక కార్యక్రమం నియోజకవర్గ ఇన్చార్జి పీవిజి కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జగన్ మోహన్ రెడ్డికి ఇంటికి వెళ్ళే రోజులు దగ్గర పడ్డాయి. కేవలం రాజకీయ కక్ష, కుట్ర తోనే, ఎటువంటి తప్పు, ఆధారం లేకుండా నిప్పు లాంటి మనిషి అయిన చంద్రబాబు మీద అక్రమ కేసులు పెట్టారన్నారు.

చోడవరం జనసేన ఇన్‌ఛార్జి హౌస్ అరెస్ట్

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం చక్కెర కర్మాగారం రైతుల బకాయి సొమ్మును విడుదల చేయాలని ముఖ్యమంత్రిని కలవడానికి వెళ్ళబోతున్న జనసేన పార్టీ ఇంఛార్జి పివియస్ యన్ రాజును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఆదివారం అర్ధరాత్రి కొత్తకోట గ్రామంలో వారి ఇంటి వద్ద సీఆర్పీసీ151 సెక్షన్ కింద అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

ప్రేక్షకులను ఆకట్టుకున్న జరుగుతున్న కథ, ఖరీదైన జైళ్ళు నాటికలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని గవరపాలెం శతకం పట్టు వద్ద ఏం చేసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి దశమి నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా స్థానిక నల్ల జగన్నాథం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఉభయ తెలుగు రాష్ట్రాల నాటకోత్సవాలను మాజీ మంత్రి దాడి వీరభద్రరావు ఆదివారం రాత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాటకోత్సవాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. ఉత్సవాల్లో ప్రారంభ నాటక జరుగుతున్న కథ అరవింద అర్జు తాడేపల్లి వారు గంగోత్రి సాయి దర్శకత్వంలో ప్రదర్శించారు. నాటక ప్రస్తుతం పిల్లలతో తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సమస్యలను కళ్ల కట్టినట్టు చూపించారు. నరసింహ శ్యామల దంపతుల కూతురు కొడుకు, కోడలు మధ్య నాటక అత్యంత సాగుతుంది. వృద్ధాప్యంలో ఆశగా ఉండాల్సిన పిల్లలు చదువు పేరుతో ఉద్యోగాల పేరుతోనూ దూరంగా ఉంటున్నారు. తల్లిదండ్రులు ఉద్యోగ జీవితంలో సంపాదించిన మొత్తాన్ని పిల్లలతో అవసరాల కోసం తీసుకొని వారికి ఆర్థిక భరోసా లేకుండా చేస్తున్నారు. పిల్లలపై ప్రేమ ఉండాలి కానీ ఎంతవరకు ఉండాలో విచక్షణ కూడా ఉండాలి. లేకపోతే వృద్ధాప్యంలో జీవితం బ్రతకడం కష్టం అవుతుంది. వృద్ధులారా తస్మాత్ జాగ్రత్త అని రచయిత ఆకెళ్ళ తన పదునైన కలం ద్వారా హెచ్చరించారు. నాటకలో తండ్రి నరసింహం పాత్రలో దర్శకుడు గంగోత్రి సాయి, శ్యామల పాత్రలో సినీ, టివి కళాకారిణి ద్రాక్షారామ సరోజ తమ పాత్రల్లో జీవించారు. మిగతా పాత్రల్లో పాలు తీ పాత్రలో అంజ, శ్రీ దుర్గా పాత్రలో నాగరాణి, మధు పాత్రలో పి. నాగేశ్వరరావు, శంకరీయ పాత్రలో రంగనాయకులు పాత్రోచితంగా నటించి ప్రదర్శన అద్యంతం రక్తి కట్టేందుకు సహకరించారు. నాటకకు కే.నత్యనారాయణ మూర్తి సంగీతం ఎంతో సహకరించింది. రెండవ నాటిక చైతన్య కళాభారతి కరింనగర్ వారు నటించిన ఖరీదైన జైళ్ళు నాటిక ప్రస్తుతం అపార్ట్మెంటులో జరుగుతున్న సంఘటనల ఇతి వృత్తంతో సాగిన నాటిక. మనసు ఆడిదేవుడు మనిషికి మాత్రమే ఇచ్చాడు మనిషిగా పుట్టి కూడా చాలా మంది ఇంకా

అవయవాలతోనే బ్రతికేస్తున్నారు అని రచయిత తన పదునైన డైలాగులు ద్వారా నాటకాన్ని రచిస్తే దర్శకుడు మంచాల రమేష్ తన దర్శకత్వ ప్రతిభతో నాటిక ఆద్యంతం ప్రేక్షకులకు ఆకట్టుకునే విధంగా రూపొందించారు. పాత్రలు ముత్యాలు మంచాల రమేష్, సతీష్, కె.నత్యనారాయణ సెక్రటరీ పరమాత్ముని శివారం, జానకమ్మగా సినీ టీవీ నటి శోభారాణి, అయ్యగారు పాత్రలో గద్దె ఉదయ్ కుమార్, రాజమ్మ పాత్రలో నాగరాణి పాత్రోచితంగా నటించిన ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సురభి నాగరాజు సంగీత సహకారం కేదారి నాగు ఆహారం బాగున్నాయి. కళి రమేష్ జరుగుతున్న ఈ నాటకోత్సవాలకు ఆర్థిక సహకారాలు అందిస్తున్న కళి సన్యాసి నాయుడు, దుర్గా దేవి ఆలయ నిర్వహకులు కాండ్రేగుల నాయుడు, ప్రముఖ బెల్లం వర్తకులు సెంటుకోట సుబ్రహ్మణ్యం కొలవర్తి కన్నబాబు, కళాకారులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో నాటకాల ఆర్గనైజర్ కెవిం నాయుడు, శ్రీ సూకంబిక దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, సీనియర్ కళాకారుడు దేవాదుల శివాజి, మల్ల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యం - ముఖ్యమంత్రి లక్ష్యం

విజయనగరం: రాష్ట్ర ప్రజలందరికీ ఆరోగ్యాన్ని అందించడం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎన్‌టి కమిషన్ చైర్మన్ డాక్టర్ దివిజ శంకర్రావు అన్నారు. వైద్యారోగ్య రంగంలో ఎన్నో వినూత్న కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలో ఆరోగ్య విప్లవానికి ముఖ్యమంత్రి పునాది వేశారని కొనియాడారు. విజయనగరం మండలం కొండకరకాం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఇద్దరు స్పెషలిస్టు డాక్టర్లు, ఇద్దరు పిహెచ్‌సి వైద్యులు, మరో ఇద్దరు అర్బన్ పిహెచ్‌సి డాక్టర్లు వైద్య సేవలను అందించారు. కంటి పరీక్షలను నిర్వహించి, అవసరమైన వారికి కళ్లద్దాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ దివిజ శంకర్రావు మాట్లాడుతూ, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక కార్యక్రమాలను ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారని చెప్పారు. వైద్యం చాలా ఖరీదు అయిపోయిన ప్రస్తుత సమయంలో, ఇలాంటి వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో అవసరమని అన్నారు. ప్రాథమిక వైద్యం నుంచి స్పెషలిస్టు వైద్యం వరకూ గ్రామాల్లోనే అందిస్తూ, కొత్త చరిత్రను సృష్టించారని అన్నారు. మండలాలికి రెండు పిహెచ్‌సిలు, ప్రతీ పిహెచ్‌సికి ఇద్దరు డాక్టర్లను ఏర్పాటు చేసి, వైద్యాన్ని గ్రామీణ ప్రజల చెంతకు చేర్చారని చెప్పారు. జిల్లా వాసుల సుదీర్ఘ కలను నెరవేరుస్తూ ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేశారని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. బిపి, షుగర్ తదితర జీవనశైలి వ్యాధులు, మరెన్నో దీర్ఘకాలిక వ్యాధులను ఈ శిబిరాల ద్వారా గుర్తించడం జరుగుతోందని చెప్పారు. కొన్ని రకాల వ్యాధులను ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిదని స్పష్టం చేశారు. అందుకే శిబిరాల్లో 14 రకాల వైద్య పరీక్షలను నిర్వహించడం జరుగుతోందని, సుమారు 105 రకాల మందులను కూడా అంద జేస్తున్నారని తెలిపారు. వ్యాధులు పూర్తిగా నయమయ్యే వరకూ వారిని చేయిపట్టి నడిపించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజల ముందు ఉంచిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఆరోగ్యవంతులు కావాలని దివిజ కోరారు.

విజయనగరం ఎంపిపి మామిడి అప్పలనాయుడు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారని చెప్పారు. ఇలాంటి కార్యక్రమం దేశంలో ఎక్కడా ఇంతవరకు జరగలేదని అన్నారు. ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని, తమ ఆరోగ్యాన్ని మెరుగు పర్చుకోవాలని కోరారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమం ముఖ్యమంత్రికి ప్రాధాన్యతాంశాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమాధికారి చంద్రశేఖర్, తాశిల్దార్ కోదా శ్రీనివాసరావు, పార్టీ నాయకులు నడిపేన శ్రీనివాసరావు తదితరులు, మండల స్థాయి అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సిఐటియు జిల్లా కార్యదర్శి పి.మణి అక్రమ గృహనిర్బంధాన్ని ఖండించండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి ఈ రోజు విశాఖ పర్యటనకు వస్తున్న నేపథ్యంలో సిఐటియు జిల్లా కార్యదర్శి, శ్రామిక మహిళా కన్వీనర్ పి.మణిని సోమవారం ఉదయం నుండి పోలీస్‌లు అక్రమ గృహనిర్బంధం చేసారు. ఈ గృహ నిర్బంధాన్ని సిఐటియు విశాఖ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

ముఖ్యమంత్రి వచ్చిన ప్రతిసారి కార్మిక సంఘ నాయకులను, వామపక్ష పార్టీల కార్యకర్తలను అరెస్టులను చేయడం దుర్మార్గం. ముఖ్యమంత్రి గారు చిత్తశుద్ధితో కార్మిక సమస్యలను పరిష్కారించకుండా కార్మిక సంఘాలపైన, కార్మిక నాయకులపైన నిర్బంధాలను ప్రయోగిం చడం, అరెస్టులు చేయడం అన్యాయం. ఇటువంటి చర్యలు వెంటనే విడనాడాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. ముఖ్యమంత్రికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వివిధ ప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్స్ అయిన అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, విఓఎ వంటి వారికి కనీస వేతనం 26,000/-రూ.లు చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేసారు.

ముఖ్యమంత్రి కేంద్ర మోడీ ఆదేశాలతో కార్పొరేట్ కంపెనీలకు కోట్లాది రూపాయాలు లాభాలు చేకూరుస్తూ కార్మికులపైన నిర్బంధాలను ప్రయోగించడం దుర్మార్గం. కార్మికులపైన, కార్మిక సంఘాలపైన నిర్బంధాలు ప్రయోగించి ప్రజా ఉద్యమాలను అణచి వేయాలంటే అంతకంటే సిగ్గుచేటు మరిఒకటి లేదు. ముఖ్యమంత్రి తన నివాసాన్ని విశాఖకు మారుస్తామన్నారు. ఆయన విశాఖలో వున్నంత కాలం కార్మిక సంఘాల నాయకులను, వామపక్ష, ప్రతిపక్ష నాయకులను ఇలాగే గృహనిర్బంధం చేస్తారా. ఇటువంటి నిర్బంధాలకు పాల్పడితే ప్రజలు, కార్మికులు తగిన గుణపాఠం చెబుతారని, దీనికి ప్రభుత్వం తగిన ముల్లం చేల్లించుకోవలసి వుంటుందని తెలియజేస్తున్నాము.

పరవాడలో శ్రీ శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రుల విగ్రహ ప్రతిష్ట

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడలో శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి నవరాత్రుల మహోత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగా చేశారు. సంత బయలు వద్ద యంగ్ మెన్స్ అసోసియేషన్. ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రుల కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపకుడు, మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు దంపతులు, బొంకుల దిబ్బ యూత్ ఆధ్వర్యంలో ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాస్ దంపతులు పాల్గొని అమ్మవారి విగ్ర ప్రతిష్టలు చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, ఉప సర్పంచ్ బండారు రామారావు, పాతల అప్పలనాయుడు, పైల హరీష్, రొంగలి అప్పలనాయుడు, చుక్కలవి, బలరాం, పైల పైడునాయుడు, జూనియర్ అప్పలనాయుడు, బంగారం, చీపురుపల్లి శ్రీను, గండి చంద్రరావు, పైల జోగి నాయుడు, ఆదారి అప్పారావు, వీరన్న అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

తాళ్లవలస లో నవరాత్రుల దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమునిపట్నం మండలం తాళ్లవలస పంచాయతీలో నవరాత్రుల దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట ప్రముఖ వ్యాపారవేత్త ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ డీలర్ మామిడి కన్నారావు, పద్మ దంపతులు ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా మామిడి కన్నారావు మాట్లాడుతూ ప్రతి ఏటా దుర్గాదేవి నవరాత్రులకు అమ్మవారి బొమ్మను ప్రతిష్ఠిస్తామని అన్నారు. ఆ అమ్మవారి ఆశీస్సులు తనపై మరియు తన కుటుంబం పై ఉంటుందన్నారు. అలానే తమ గ్రామ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నాను అన్నారు. తన కుటుంబానికి ఈ అవకాశం కల్పించిన కమిటీ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

అన్నదాతను అక్కున చేర్చుకున్నవి చంద్రబాబే: గణపతినీడి శ్రీనివాసరావు

విజయనగరం, (విశాఖ సమాచారమ్): అన్నదాతను అక్కున చేర్చుకున్నది చంద్రబాబే అని గణపతినీడి శ్రీనివాసరావు అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబుకు మద్దతుగా చంద్రన్నకు అండగా రైతన్నలు పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు హయాంలో రాష్ట్రంలో రైతుల సర్వతో ముఖాభివృద్ధి సాగిందని మళ్లీ చంద్రన్న పాలన త్వరలోనే వస్తుందని అన్నారు. టిడిపి విజయనగరం పార్లమెంటరీ అధ్యక్షులు కిమిడి నాగార్జున,లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీలు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందని, చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసారని ఆరోపించారు. ఈ సందర్భంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపును పురస్కరించుకుని న్యాయానికి సంకెళ్లు కార్యక్రమాన్ని నిర్వహించి నల్లరిబ్బన్లతో నిరసన తెలిపి నినాదాలు చేసారు. అనంతరం జనసేన నాయకురాలు, మాజీ మంత్రి పడాల అరుణ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు పి కామేశ్వర రావులు మాట్లాడుతూ రాష్ట్రం తిరోగమన దిశలో ఉందని, ప్రశ్నిస్తే ఈ పాలకులు తట్టుకోలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బివిపి రాజు, జిల్లా న్యాయ విభాగం అధ్యక్షులు ఉపాధ్యాయుల రవిశంకర్, మాజీ ఎంపిపి కంది చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ ఐటి ఉద్యోగులు, అమరావతి రైతులు, ఎస్ ఆర్ ఐలు ఇలా అన్ని రకాల వ్యక్తులు చంద్రబాబుకు అండగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శిపురం అప్పారావు, గేదెల అదిబాబు, మైలిప్లి పైడిరాజు, తుంపిల్లి రమణ, గొలగాని సురేంద్ర తదిరులు పాల్గొన్నారు. గణపతినీడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది రైతులు పాల్గొని చంద్రబాబుకు మద్దతు తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీపీ సూరిబాబు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలో గల సిహెచ్ ఎస్ అగ్రహారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు సోమవారం ప్రారంభించారు.

ఎంపీపీ సూరిబాబు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం రోగులను కలిసి వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకి ఆరోగ్యపరంగా ఉన్న సేవలు అన్నింటికీ స్పెషలిస్ట్ వైద్య బృందం అంతా గ్రామంలో ఒక దగ్గరే ఉండి ప్రతి ఒక్కరి ఆరోగ్యం స్థితిగతులు తెలుసుకొని పరీక్షలు చేసి ఎటువంటి ఇబ్బందులు ఉన్నా ప్రైవేట్ ఆసుపత్రికి ప్రభుత్వం ద్వారానే పంపించి వైద్య సేవలు అందిస్తారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాంత ప్రజల తరపున ఆయన తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్షలో అంగన్వాడి టీచర్స్ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో, ఎంఈఓ, ఈఓఆర్డి, స్పెషలిస్ట్ డాక్టర్లు, అంగన్వాడి సూపర్వైజర్లు గ్రామ సర్పంచ్ కొల్లిమల్ల గోవిందరావు, ఎంపీటీసీ కొరుకొండ అచ్చియ్యమ్మ అర్జున నాగేశ్వరరావు, సచివాలయ కన్వీనర్ బంటు శ్రీనివాస రావు, గ్రామ కార్యదర్శులు, వార్డు మెంబర్లు, సంబంధిత అధికారులు, వాలంటీర్స్, హెల్త్ సూపర్వైజర్, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ ఆహారదినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సమత కళాశాలలో ప్రపంచ ఆహారదినోత్సవం కార్యక్రమంలో భాగంగా పోషకాహార విలువలపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి కళాశాల డీన్ ప్రొఫెసర్ ఎస్. విజయ రవీంద్ర మాట్లాడుతూ 1945 అక్టోబర్ 16న ఐక్యరాజ్యసమితి ఆహార వ్యవసాయక సంస్థ (F A O) స్థాపించారు దీనికి గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 16న ఆహార దినోత్సవంగా జరుపుకుంటున్నారు. పోషకాహార లోపము వలన చాలామంది వివిధ రకాల సమస్యలతో బాధపడుతున్నారని, ఈ లోపాలను అధిగమించాలంటే ఆకుకూరలు, కూరగాయలు, చిరు ధాన్యాలు, రాగిపిండితో చేసిన పదార్థాలు, సరైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అనంతరం కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచంలో వెనుకబడిన దేశాలలో ఆహార సమస్యతో బాధపడుతున్నారని సరైన తిండి లేక చాలామంది చనిపోతున్నారని, అందువలన ప్రతి ఒక్కరు ఆహార పదార్థాలను వృధా చేయకుండా చూడాలని తెలియజేశారు. తరువాత న్యూట్రిషన్ విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాల స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో న్యూట్రిషన్ మేడం పాతిమా మరియు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, న్యూట్రిషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

మూడో రోజు- గాయత్రీదేవి



శ్లోకం:
ముక్తావిద్రుమ హేమనీల ధవళచ్ఛాయైర్ముఖై స్త్రీక్షణైః యుక్తామిందుని బద్ధరత్న మకుటాం తత్త్వార్థ వర్ణాత్మికామ్, గాయత్రీం వరదాభయాంకుశ కశాశుభ్రం కపాలం గదాం శంఖంచక్ర మధారవింద యుగళం హస్తైర్వహంతీం భజే.

వేద స్వరూపం గాయత్రీదేవి. అన్ని మంత్రాలకు మూలశక్తి గాయత్రీ మంత్రం. మూడో రోజు ముక్త, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలు కలిగిన ఐదు ముఖాలతో శంఖం, చక్రం, గద, అంకుశం ధరించి దర్శనమిస్తుంది. గాయత్రీ ఉపాసానతో మంత్రసిద్ధి, బ్రహ్మ జ్ఞానం కలుగుతాయి. గాయత్రీ మంత్ర జపంతో చతుర్వేద పారాయణ ఫలితం లభిస్తుంది. 'ఓం భూర్భువస్వః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్' అనే మంత్రాన్ని జపిస్తూ అమ్మను ధ్యానించాలి.

మూడో రోజు - చంద్రఘంటా అంటే గాయత్రీదేవి రూపంలో అలంకరిస్తారు. నైవేద్యంగా కొబ్బరి అన్నం, పాయసం సమర్పించుకుంటారు.

భీమిలి నియోజకవర్గంలో జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): ఈరోజు అనందపురం జంక్షన్‌లో గల శభశ్రీ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జనసేన పార్టీ తాడేపల్లిగూడెం ఇన్‌చార్జ్ శ్రీనివాస్ రావు హైదరాబాద్ జనసేన రౌక్ టీం వారు జనసేన భీమిలి నియోజకవర్గం నాయకులను కార్యకర్త లని ఉద్దేశించి మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జ్ డాక్టర్ పంచకర్ల నాగసందీప్ కి టిడిపి జనసేన పొత్తులో భాగంగా అసెంబ్లీ సీట్ కేటాయిస్తే జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ సమిష్టిగా విజయానికి కృషి చేయాలని కోరారు. ముఖ్య అతిథి బోశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో భీమిలి నియోజకవర్గం లో ఎన్నో అక్రమాలు జరిగాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ప్రభుత్వ విధానాలు ఏవి బాగులేవని జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలకు మేలు జరుగుతుందని సందీప్ లాంటి యువకుడిని మన భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు నాగసందీప్ కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ 2019లో నేను ఓడిపోయినప్పటికీ ఈ ఐదు సంవత్సరాల కాలంలో ప్రజల మధ్యన ఉండి ఎన్నో సమస్యలపై పోరాడాను. అసెంబ్లీకి గాని పంపిస్తే భీమిలి నియోజక వర్గంలో ఉన్న సమస్యలపై పోరాడి అవి సమస్య పరిష్కారం తప్పకుండ జరిపిస్తానని ప్రైవేట్ కంపెనీలు తీసుకొచ్చి యువకుల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని తెలియజేశారు. తరువాత జనసేన పార్టీ రాక్ టీం వారు నియోజకవర్గంలో జనసేన పార్టీ తరపున పార్టీ కృషికి ఎవరెవరు కష్టపడుతున్నారు వారందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీ సింబల్ గాజు గ్లాస్ గుర్తు కీచైన్స్ ఉన్న కిట్టిని అందజేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

పేదల ఇంటి ముందరకే అత్యున్నత స్థాయి వైద్యసేవలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతి ఇంటి సమీపానికి అత్యున్నత స్థాయి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షులు, జీవీఎంసీ జే సి ఎస్ కన్వీనర్ మందపాటి జానకిరామ రాజు కోరారు. అనకాపల్లి పట్టణంలోని జీవీఎంసీ 83 వ వార్డు పరిధి కొట్టు వీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని 83 వార్డ్ కార్పొరేటర్ జాజుల ప్రసన్న లక్ష్మి రమేష్, 84వ వార్డు ఇన్చార్జి కొరుకొండ రాఘవలతో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. శిబిరంలో ఉన్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి, తగిన సూచనలు, సలహాలు అందజేయాలని ఆయన వైద్యులను కోరారు. పరీక్షలు చేయించుకున్న వారికి వాటి రిపోర్టులు, మందులు అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికే ఆదర్శంగా ప్రతి సచివాలయ పరిధి లోనూ జగనన్న సురక్ష ఆరోగ్య శిబిరాలను జగనన్న ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. ముఖ్యమంత్రి ఆశయ సాధనకు అనుగుణంగా స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ గారు, పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి గారు ప్రతీ గడపకు, ప్రతీ వ్యక్తి కి వైద్యం, వైద్య పరీక్షలు, వైద్య సేవలు అందజేయడానికి కృషి చేస్తున్నారన్నారు. ఈ శిబిరంలో నిపుణులైన పలువురు వైద్యులు పాల్గొని అవసరమైన అన్ని పరీక్షలు చేస్తున్నారన్నారు. ప్రతీ ఒక్కరూ అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించుకుని తగిన జాగ్రత్తలు, చికిత్సలు తీసుకోవాలని ఆయన కోరారు. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు కూడా పరీక్షలు చేయించుకుని అవసరమైన మందులు తీసుకోవాలన్నారు. పీహెచ్సీ ఇన్చార్జి ఆరోగ్యాధికారి, డాక్టర్ కె అదిలక్ష్మి, జీవీఎంసీ ఆరోగ్య అధికారిణి వై.రజని, అందే నాగేశ్వరరావు, వీరబాబు, జీవీఎంసీ, వైద్యారోగ్య శాఖ, సచివాలయాల వైద్యులు, అధికారులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి డాబా హోటల్ లో ఘర్షణ

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండల కేంద్రంలో రావికమతంలో ఉన్న పెద్దమ్మ తల్లి డాబా హోటల్లో ఘర్షణలు జరిగాయి బాగా మద్యం తాగి డాబా హోటల్ నిర్వాహకులు కన్నమర్రు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ దాడుల్లో ఒకరి తలపై గాయమై కుట్టు కూడా పడ్డాయి. ఈ విషయమే పోలీస్ స్టేషన్లో ఇరు వర్గాలు ఫిర్యాదు చేసుకున్నారు. దీనిపై పోలీసులు ప్రస్తుతం విచారణ చేస్తున్నారు. పూర్తి వివరాలు వెల్లడించలేదు.

చోడవరం వార్డు పర్యటనలో ధర్మశ్రీ

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం పట్టణ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముగిసిన తర్వాత వార్డులో నెలకొన్న సమస్యలు తెలుసుకోవడానికి జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించేందుకు వార్డు పర్యటనలకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ. ఆదివారం రాత్రి చోడవరం పట్టణ పరిధిలో గల గుణిశెట్టి వారి వీధి రేవళ్లు వార్డుల్లో పర్యటించి అక్కడ నెలకొన్న సమస్యలను స్థానిక కార్యకర్తలతో ప్రజలతోనూ చర్చించారు. ఆయా వార్డుల్లో జరుగుతున్న పనులపై చర్చించారు.

బంగ్లామెట్టలో దుర్గాదేవి సవరాత్రుల మహోత్సవములు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): తగరపువలస 1వ వార్డు బంగ్లామెట్టలో రాములమ్మ థియేటర్ పక్కన గరే సదానంద అధ్యక్షులో భారీ ఎత్తున దుర్గాదేవి మహోత్సవములు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య దంపతులుగా గరే చంద్రమౌళి, సత్యవతి దంపతుల చేతుల మీదుగా దుర్గాదేవి అమ్మవారు ప్రతిష్ట చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో భోగాపురం గోవింద, దల్లి వెంకటరమణ, రాములమ్మ థియేటర్ యాజమాన్యం,చోడి వినోద్ కుమార్, వెంపాడ శ్రీనివాసరావు, మరియు కమిటీ సభ్యులు ఇతర భక్తులు పాల్గొన్నారు.

ఉచిత హెూమియో మెడికల్ క్యాంపు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమునిపట్నం, కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తేదీ 15-10-2023న 66వ ఉచిత హెూమియో మెడికల్ క్యాంపు నిర్వహించారు.

ఈ రోజు మెడికల్ క్యాంపులో 95 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితముగా హెూమియో మందులు ఇవ్వడం జరిగిందని ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల త్రినాథ్ తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్లు టి.జగన్నాథ రావు, టి జె మోహన్, ఫౌండేషన్ ప్రతినిధులు కే.ఎస్.ఎన్.మూర్తి, కె. చంద్రశేఖర్, కే.వి.భానోజిరావు, కే.శ్రీనివాసరావు మరియు ఫౌండేషన్ సభ్యులు, v.లక్ష్మణరావు, v.రాంబాబు, ఎం శంకర్, వి.తాతాజి, ఎస్.సాయి, ఎస్.దివ్య పాల్గొన్నారు.

ఒక అబ్బాయి కథ

అది 1997 సంవత్సరం, ఉత్తరప్రదేశ్‌లోని అలీఘడ్‌కి చెందిన ఒక యువకుడు ఢిల్లీ యూనివర్సిటీలో డిగ్రీ పూర్తి చేశాడు. అతనిది మధ్య తరగతి బ్రాహ్మణ కుటుంబం. తండ్రి ప్రకాష్ శర్మ ఒక సాధారణ స్కూల్ టీచర్. ఆస్తిపాస్తులు ఏమీ లేవు, చిన్న ఇల్లు తప్ప. డిగ్రీ పూర్తి చేయగానే అతను ఒక చిన్న Software కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. అందరి తల్లితండ్రులలా అతని తల్లితండ్రులు కూడా ఉద్యోగం వచ్చిన వెంటనే సంబంధాలు చూడటం మొదలుపెట్టారు. అక్కడి నుండీ మొదలయ్యాయి అతని తిప్పలు. ఒకటి కాదు, రెండు కాదు ఎన్నో సంబంధాలు పోయాయి. అడపిల్లల తల్లితండ్రులు ఒకపట్టాన పెళ్లికి ఒప్పుకునేవారు కాదు. జాతకాలు కలవలేదు, గ్రహాలు కలవలేదు, సస్పష్టకాలు అడ్డంకి, దోషాలు, శాఖా బేదం, అబ్బాయి తల్లితండ్రులు పెద్దవాళ్ళు. అబ్బాయి తల్లితండ్రులు ఇంట్లో ఉంటే రేపు పెళ్లయ్యాక మా అమ్మాయి మీదనే చాకిరీ అంతా పడుతుంది, జీతం తక్కువ, ఆస్తులు పెద్దగా లేవు అని, ఇలా ఏవేవో కారణాలు చెప్పి No అనేవారు. కొంతమంది అమ్మాయిలు అయితే పెళ్లి చూపుల సమయం లో direct గా అతని మొహం మీదనే నువ్వు handsome గా లేవు, బండగా ఉన్నావు, పొట్ట ఉంది, మాకు అందంగా ఉన్న అబ్బాయి కావాలి, Sixpack body ఉండాలి, నెలకి అరంకెల జీతం ఉండాలి, ఖరీదైన కార్లు ఉండాలి, అమెరికాలో settle అవ్వాలి, ఇవన్నీ నీలో లేవు అంటూ పెళ్లికి ఒప్పుకోలేదు. ఇలాగే ఏదో ఒక కారణంతో ఎన్నో సంబంధాలు పోయేవి. వెతకని సంబంధం లేదు, చూడని పిల్ల లేదు. తల్లితండ్రులు అతని పెళ్లి గురించి చేయని ప్రయత్నం లేదు, మొక్కని దేవుడూ లేడు. ఇదిలా ఉండగా అతను 2000వ సంవత్సరం లో One97 Communications పేరుతో సొంతంగా ఒక కంపెనీ ప్రారంభించాడు. అప్పటికి ఇంకా అతనికి తల్లితండ్రులు సంబంధాలు వెతుకుతూనే ఉన్నారు. ఈసారి ఇంకొక వింత పరిస్థితి ఎదురైంది. మీ అబ్బాయి సొంతగా కంపెనీ పెట్టుకున్నాడు, రేపు అది దివాళా తీస్తే మా అమ్మాయి చాలా ఇబ్బందులు పడాలి అంటూ మళ్ళీ అడపిల్లల తల్లితండ్రుల వింత ప్రశ్నలు వేయటం మొదలు పెట్టారు. నీ కంపెనీ మూసేసి ఏదైనా software ఉద్యోగం కానీ, ప్రభుత్వ ఉద్యోగం కానీ చూసుకుంటే ఆలోచిస్తాము అనేవారు మరికొందరు. ఇలా ఎంతోమంది అతనితో పెళ్లికి ఒప్పుకోలేదు. పదుల సంఖ్యలో సంబంధాలు పోయేవి. ఎవరు ఎన్ని మాటలు అన్నా, తన తల్లితండ్రులు దిగులు చెందినా అతనిలోని ఆత్మస్థైర్యం మాత్రం సడలలేదు. నీ requirements ఏంటి బాబు అని ఎవరైనా అడిగితే, మా తల్లితండ్రులని బాగా చూసుకునే అమ్మాయితో చాలు అని అతను వినయంగా బదులిచ్చేవాడు. అంతకుమించి అతనికి వేరే ఆశలు లేవు. ఎంత ప్రయత్నించినా సంబంధం కుదరలేదు. కాలం గడుస్తూ ఉండగా, దాదాపు 8ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తరువాత 2005వ సంవత్సరం చివరి నాటికి అతనికి మృదుల పరాశర్ అనే అమ్మాయితో పెళ్లి కుదిరింది.

ఎన్ని కష్టాలు ఎదురైన, ఎన్ని అవమానాలు ఎదురైన అతనిలోని ప్రతిభ, పట్టుదల, కార్యదీక్షత ముందు ఏవి ఓడిపోయింది. 2012 లో అతను PAYTM పేరుతో స్థాపించిన ఒక కంపెనీ అతని జీవితాన్నే మలుపు తిప్పింది. అక్కడితో అతని విజయాల పరంపర మొదలైంది. సంస్థ ఎంత ఎత్తుకు ఎదిగింది అంటే అతని సంస్థలో అనిల్ అంబానీ, వారెన్ బఫెట్ (ప్రపంచ కోటీశ్వరుడు) Berkshire Hathaway కంపెనీ, చైనా బాంకు, కెనడా ప్రభుత్వం, Soft Bank వంటి ప్రపంచ ప్రసిద్ధ సంస్థలు కూడా పెట్టుబడులు పెట్టేంతగా. అతని సంస్థలో ప్రస్తుతం 10 మంది CEOలు, 18000 మంది ఉద్యోగస్తులు, 10 కోట్ల మంది కస్టమర్లు ఉన్నారు. అతని ఆస్తి ప్రస్తుతం 20,000 వేల కోట్లు దాటింది అని ఒక అంచనా. FORBES పత్రిక అత్యంత ప్రతిభావంతమైన వ్యాపారవేత్తలలో జాబితాలో ముఖేష్ అంబానీ, గౌతమ్ అదానీల సరసన అతని పేరు కూడా ఉంది. అతనే "విజయ్ శేఖర్ శర్మ", Paytm Group Founder & CEO. విచిత్రం ఏంటంటే అతనితో పెళ్లి ఇష్టం లేదని, అందంగా లేడని, ఆస్తులు లేవని ఛీత్కరించిన ప్రతి అమ్మాయి కూడా తర్వాత విజయ్ శేఖర్ శర్మ ఫోటోని Forbes పత్రిక front పేజీలో చూసుకుంటూ అతనిని మిస్ అయ్యామే అని బాధపడ్డవారే. ఎంతోమంది అమ్మాయిలు ఒకప్పుడు అతని ఫోటోని చెత్తబుట్టలో పడేసారు. కానీ ఇప్పుడు అతనితో ఒక చిన్న selfie కోసం ఎగబడేవారు ఎందరో !! HCL సంస్థ వ్యవస్థాపకుడు శివ నాడార్, మిట్టల్ స్టీల్ కంపెనీ చైర్మన్ లక్ష్మీ నివాస్ మిట్టల్ కథలు కూడా ఇంచుమించు ఇలాంటివే.

ఇందులలో చెప్పవల్సింది ఏంటంటే (ముఖ్యంగా ఆడపిల్లల తల్లితండ్రులకు) ఒక అబ్బాయి జాతకం బాగలేదనో, అతనికి జీతం తక్కువనో, అతని తల్లితండ్రులు పెద్దవాళ్ళు అనో, అందంగా లేడనో, Sixpack లేదనో, America H1B వీసా లేదనో అబ్బాయిలని కాదనకండి. ఒకరి జాతకం ఇలాగే ఎల్లకాలం ఉంటుందని, మధ్యతరగతి అబ్బాయికి ఇస్తే మన అమ్మాయి అత్తారింట్లోకి వెళ్ళాక కష్టాలు పడుతుందనీ అన్నీ ముందే పూహించుకుని పెళ్లిళ్లు కాదనటం సరికాదు. అన్నిటికీ మించి మా అమ్మాయి ఫలానా డిగ్రీలు చదివింది, అంతకంటే ఎక్కువ చదివిన అబ్బాయి మాత్రమే కావాలి లేదా ఫలానా యూనివర్సిటీలలో చదివిన వారు మాత్రమే కావాలి అంటే ఎలా ?? ఎంతసేపూ ఈ సంబంధం కంటే ఇంకా మంచి option వస్తుందేమో, అదీ కాకపోతే ఇంకా ఇంకా better option వస్తుందేమో అని ఎదురు చూస్తూనే ఉంటే ఈ మధ్యలో మీరు విజయ్ శేఖర్ శర్మ లాంటి వారిని ఎందరినో మిస్ కావచ్చు. ఒకరి తలరాత ఇంతే అని నిర్ణయించటానికి మనమెవ్వరం, భగవంతునికంటే గొప్పవారమే మీ కాదూ. ఏదో ఒకనాటికి ఎంతో గొప్ప సంబంధం వస్తుందని ఎదురుచూస్తూ వచ్చిన మంచి అబ్బాయిలందరినీ కాదంటే ఎలా ?? అన్నిటికీ మించి మధ్యతరగతి అబ్బాయిలం టే ఈ మధ్య ఆడపిల్లల తల్లితండ్రులకు చులకన మరీ ఎకువైపోయింది. ఏమి !! వారి జీవితం అంటే మరీ అంత చిన్నదా ?? పుట్టుకతోనే ఎవరూ కోటీశ్వరులు కాలేరు కదా. ఇవాళ జీవితంలో అత్యంత ఎత్తుకు ఎదిగిన గొప్పవారందరు ఒకప్పుడు దిగువ మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చినవారే కదా!! దానికి నేను చెప్పిన కుర్రాడి కథ ఒక ఉదాహరణ కాదా ? ఈరోజున దేశం మొత్తం Paytm products వాడుతున్నారు అంటే విజయ్ శేఖర్ శర్మ లాంటి వారు ఎంత ఎత్తుకు ఎదిగి ఉంటారో వేరే చెప్పాలా ?? ఒకరి అదృష్టాన్ని ముందే ఎలా అంచనా వేయగలం అని అడగకండి!! ఆత్మవిశ్వాసాన్ని, కష్టాన్ని, తెలివిని నమ్ముకున్న ప్రతీ కుర్రాడు జీవితంలో ఏదైనా సాధించగలడు. అది అర్థం చేసుకోండి అంటున్నాను నేను. కష్టపడి చదివి, ఉద్యోగం చేస్తూ, తల్లితండ్రుల ఎలివ, కుటుంబ ఎలువలు తెలిసిన ప్రతీ కుర్రాడు మీ అమ్మాయిని పువ్వుల్లో పెట్టి చూసుకో గలడు. అందులో అనుమానమే లేదు.

పాస్టర్స్ డే సందర్భంగా పేదలకు కుట్టు మిషన్లు పంపిణీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి పట్టణంలో పాస్టర్స్ డే సందర్భంగా యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో బిషప్ క్రాంతి పాల్ పేదలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడమే దేవుడికి సేవ చేయడమని అన్నారు. అటువంటి సేవా కార్యక్రమాలు బిషప్ క్రాంతి పాల్ నిర్వహిస్తూ ఉండడం అందరికీ ఎంతో ఆదర్శవంతమని అన్నారు.

యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ బిషప్ క్రాంతి పాల్ ధర్మదాస్, పాల్ బాబు చైర్మన్లు కె పి డి ఆర్ ప్రసాద్, యేసుదాసు అధ్యక్షులు ప్రకాష్, కార్యదర్శి బి యేసురత్నం, కోశాధికారి ఎం రాజబాబు శిల్పు శెట్టి బాబి, ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మల్లీ రమణబాబు, కటారి దేవుడు, రేపాక ఇంద్ర కుమార్, ఆడారి రవి కుమార్, మారిశెట్టి శ్రీను, బుద్ధ శేఖర్, దాడి శ్రీను, మరియు వివిధ సంఘాల సేవకులు ఉన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): న్యాయవాదుల సంక్షేమ నిధి పేరిట ప్రతి పిటిషన్‌పై రూ.20 స్టాంపు రూపంలో చెల్లించాలని రాష్ట్ర బార్ కౌన్సిల్ జారీచేసిన ఆదేశాలను వ్యతిరేకిస్తూ సోమ, మంగళ, బుధవారాలు విధులు బహిష్కరిస్తున్నామని యలమంచిలి బార్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

రాష్ట్ర బార్ అసోసియేషన్ రూ.20 వెల్ఫేర్ స్టాంపు అతికించాలన్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలన్నారు.

ఆ నిర్ణయం సరైనది కానందున్న అన్ని బార్ అసోసియేషన్‌లు కూడా వ్యతిరేకిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.శ్రీనివాస పట్నాయక్, కార్యదర్శి కూనిశెట్టి శ్రీనివాస్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

కొత్తకోటలో జనసేన ఇన్‌చార్జ్ గృహనిర్బంధం

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలోని కొత్తకోట గ్రామంలో జనసేన చోడవరం నియోజకవర్గ ఇన్చార్జ్ టీపీఎస్ ఎన్ రాజును కొత్తకోట సర్కిల్ పరిధిలోని పోలీసులు గృహ నిర్బంధం చేశారు గత అర్ధరాత్రి అతని ఇంటికి వెళ్లిన పోలీస్ లు పరవాడ పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి వద్దకు వినతిపత్రం ఏంజెఎందుకు అనుమతులు లేవని అందుకే గృహ నిర్బంధం చేస్తున్నట్లుగా ఆయనకు తెలిపారు. సందర్భంగా పి పీ ఎస్ ఎన్ రాజు పబ్లిక్ ప్రతినిధిగా మాట్లాడుతూ గోవాడ చక్కెర కర్మాగారం రైతుల బకాయిల నగదు రూ. 9 కోట్ల చెల్లించకుండా అదిగో ఇదిగో అంటూ 6 నెలలుగా కాలయాపన చేస్తూ రైతులను మభ్యపెడుతున్న తీరును నిరసిస్తూ రైతులు , పార్టీ నాయకులు తో కలసి అనకాపల్లి జిల్లా పరవాడ వస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చేందుకు వెళ్లే ప్రయత్నంలో పోలీసులు గృహ నిర్బంధించడం ఆ ప్రజాస్వామ్యమని, ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ లేకుండా పోయిందని మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే సహకార సంఘ చక్కర కర్మాకారాలను బలోపేతం చేస్తామని అన్నారు.

సీఎంకు స్వాగతం పలికిన ధర్మశ్రీ

చోడవరం, (విశాఖ సమాచారమ్): విశాఖ పర్యటనకు సోమవారం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ విశాఖ విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చోడవరం అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు ఎమ్మెల్యే చెప్పారు.

విజయబాబుకు పాదయాత్రకు సంఘీభావం తెలిపిన ప్రగడ

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొలుకులూరి విజయబాబు చేస్తున్న దేవాలయ సందర్శన యాత్రకు 8వ రోజు సోమవారం నాడు యలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా పెదగొల్లలపాలెం, చినగొల్లలపాలెం, వెంకటాపురం, అగ్రహారం, కొక్కిరాపల్లి, గ్రామాల్లో పలు దేవాలయాలలో పూజలు చేసి చంద్రబాబునాయుడు నిర్దోషిగా బయటకు రావాలని, 2024 లో సీఎం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంగన్వాడీ సెల్ ఉపాధ్యక్షురాలు రాజాన నారాయణమ్మ, పట్టణ అధ్యక్షులు గొర్లె నానాజి, క్లస్టర్ ఇంచార్జ్ ఆడారి ఆదిమూర్తి, బొద్దపు శ్రీనివాసరావు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, కరణం రవికుమార్,యూత్ అధ్యక్షులు నమ్మి రమణ, ఈడి రామకృష్ణ, జనసేన టౌన్ పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు, రూరల్ పార్టీ అధ్యక్షులు లాలం సోమనాయుడు, టిడిపి కార్యకర్తలు చల్లా నూకరాజు, గుర్రాల రాము, మజ్జి రాంబాబు,ఒమ్మి దేవుడు, ఒమ్మి తాతాజి, బోదెపు రమణ, ఒమ్మి రమణబాబు, ముప్పిన మహేష్, లక్కరాజు రమణ, పాలరౌతురాము, బి.మంగారావు, తప్పెట్ల శ్రీను, బంగారు దేవుడు అభిమానులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లాలం కోడూరులో తూర్పుకాపు సంఘం ఏర్పాటు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): నియోజకవర్గంలో గల రాంబిల్లి మండలం లాలం కోడూరు గ్రామంలో ఆదివారం రాత్రి తూర్పుకాపు సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అనకాపల్లి జిల్లా తూర్పుకాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు కరణం శ్రీహరి (న్యాయవాది) మాట్లాడుతూ జిల్లాలోని 24 మండలాలకు 746 గ్రామాలకు తూర్పుకాపు సంక్షేమ సంఘం కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అత్యధిక జనాభా ఉన్న తూర్పుకాపు కులస్తులు (34%) నేటికీ అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రధానంగా తూర్పుకాపు జి.వో నెంబరు 1793 అనకాపల్లి జిల్లాలో సంపూర్ణంగా అమలు కావడం లేదని వాపోయారు. 2024 లో జరిగే సార్వత్రిక ఎన్నికలలో తూర్పు కాపులకు బి.సి కుల ధృవపత్రాలు మంజూరు చేయించే నాయకులకే తూర్పుకాపులు ఓట్లు వేసేలాగ చైతన్యం తీసుకొస్తామన్నారు. అనంతరం అదే సమావేశంలో రాంబిల్లి మండలం తూర్పు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పులూరి నాయుడు ఆధ్వర్యంలో లాలంకోడూరు గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ అధ్యక్షులుగా అడ్డంకుల గంగాధర్ ప్రధాన కార్యదర్శిగా రెడ్డిమి శ్రీను, ఉపాధ్యక్షులుగా సమెట్ల గోవింద, అడ్డంకుల వెంకట నాగేశ్వర రావు (సంయుక్త కార్యదర్శి), అడ్డంకుల రాజు (కోశాధికారి), అడ్డంకుల ప్రకాష్‌తో సహా ఏడుగురు కార్యవర్గసభ్యులు గాను, తూర్పుకాపు మహిళా సంఘం అధ్యక్షురాలుగా గంపా మంజు, కార్యదర్శిగా దంగేటి నాగమణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కరణం శ్రీహరి తెలిపారు.

అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో పర్యటిస్తున్న జగన్ మోహన్ రెడ్డి అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలనీ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ డిమాండ్ చేశారు.తీవ్ర వర్షాభావ పరిస్థితులు వలన జిల్లాలో వేలాది మంది రైతులు నష్టాల్లోకి వెళ్లిపోయారని అన్నారు.అనకాపల్లి జిల్లాను వైకాపా మంత్రులు, ఎమ్మెల్యేలు జిల్లా అధికారులు జగన్ మోహన్ రెడ్డి భజన తప్ప రైతుల భాధలు పట్టించుకోవడం లేదు అని ఎద్దేవా చేశారు. వైకాపాది రైతు దగా పార్టీ అని ఆరోపించారు.జిల్లాలో గత ఏడాది కంటే 66శాతం తక్కువ వర్షపాతం నమోదైంది అని అన్నారు. ఈ రోజు అనకాపల్లి పట్టణం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 2021-22 లో 824.9గా,2022-23 లో 669.0 గా వర్షపాతం ఉండగా ఈ ఏడాది 603.6మాత్రమే ఉందని అన్నారు.మంత్రి గుడివాడ అమర్నాథ్ కు పవన్ కళ్యాణ్ పెళ్లిళ్లు కోసం, చంద్రబాబు, లోకేశ్ లను విమర్శించడం తప్ప జిల్లా సమస్యలపై దృష్టి లేదని అన్నారు. గత ఏడాది వర్షాలు వల్ల జిల్లాలో వేలాది ఏకరాలలో పంటలు నాశనం అయితే కేవలం ఒక్క గ్రామానికే భీమానను ఇవ్వడం దారుణం అని అన్నారు. మొత్తం మీద ఈ కార్యక్రమంలో నియోజక వర్గ పరిశీలికులు బొర్రా నాగ రాజు, పచ్చికూర రాము, షేక్ బాబర్,తలారి లక్ష్మి ప్రసాద్, చిది రెడ్డి శ్రీనివాసరావు, నాగ రాజు, ముప్పల నూర్య తదితరులు పాల్గొన్నారు.

"జగనన్నకు చెబుదాం"కు 57 వినతులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జి.వి.ఎం.సి కమిషనర్ సీ.ఎం.సాయి కాంత్ వర్మ ఆదేశాల మేరకు జి.వి.ఎం.సి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో "జగనన్నకు చెబుదాం" (స్పందన) కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగిందని అదనపు కమీషనర్ ఎస్.ఎస్.వర్మ తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో మొత్తం 57 ఫిర్యాదులు అందాయని తెలిపారు. ప్రధానంగా కాలువల్లోనే వ్యర్థాలు తొలగింపు, కాలువల మరమ్మతులు, ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణ, తాగునీరు, అనధికార నిర్మాణాలు, ఖాళీ స్థలాలు పై పన్ను విధింపు మొదలైన వాటిపై ఫిర్యాదులు వచ్చాయన్నారు. వాటిలో ఒకటవ జోన్ కు 01, రెండవ జోన్ కు 10, మూడవ జోన్ కు 14, నాల్గవ జోన్‌కు 5, ఐదవ జోన్ కు 10, ఆరవ జోను కు 08, ఏడవ జోన్‌కు 01, ఎనిమిదివ జోన్ కు 03, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 05 ఫిర్యాదులు, మొత్తం 57 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిలో పరిపాలన & అక్కౌంట్స్‌కు 02, రెవెన్యూకు 05, పబ్లిక్ హెల్త్‌కు 03, టౌన్ ప్లానింగ్‌కు 34, ఇంజినీరింగ్ కు 08, ఉద్యానవన విభాగానికి 04, యుసిడి విభాగానికి 04 ఫిర్యాదులు వచ్చాయి.

ఈ ఫిర్యాదులను పరిశీలించిన కమిషనర్ సంబంధిత అధికారులు మూడు రోజుల్లో లేదా నిర్ణయత సమయంలో అర్జీలను పరిష్కరించాలని, వచ్చిన ఫిర్యాదులు ఎన్ని పరిష్కరించారో పూర్తి వివరాలతో తర్వాత వచ్చే వారం జగనన్నకు చెబుదాం కార్యక్రమములో తెలియ పరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనరు ఎస్.ఎస్.వర్మ ప్రధాన ఇంజినీర్ రవికృష్ణ రాజు, డిసిపి నరేంద్ర రెడ్డి, కార్యదర్శి పి నల్లనయ్య, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికాంబ, డిసిఓ చంద్రిక, పిఓ(యుసిడి) సూర్య కళ, పర్యవేక్షక ఇంజినీర్లు కృష్ణారావు, రామ్మోహన్ రావు, వేను గోపాల్, డిఇఓ శ్రీనివాస రావు, డిసిపిలు, ఎసిపిలు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ బాలా త్రిపుర సుందరిగా దర్శనం ఇచ్చిన కనకదుర్గమ్మ అమ్మవారు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం శతకం పట్టు వద్దనున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం కనకదుర్గ అమ్మవారి శ్రీ బాల త్రిపుర సుందరి అలంకరణలో భక్తులకు దర్శనమి చ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు భోగాపురపు వెంకట రమణ (బాబు) ఆధ్వర్యంలో అమ్మవారి కుంకుమ పూజలు, హెూమాలు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ఉదయగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అవతారాలు అలంకరణ చేశారు. ఈ నవరాత్రి అన్ని రోజులు భవాని మాల ధారణ భక్తులకు మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ఆర్థిక సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుందని ఆలయ నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో. ఆలయం వ్యవస్థాపకులు పిపి రమణ, ఆలయ నిర్వహకులు కాంగ్రేసుల నాయుడు, చైర్మన్ కర్రి సన్యాసినాయుడు, శ్రీ నూకంబిక దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, పాలిమేర శ్రీను, బుద్ధ సంతోష్, ఆళ్ల మధు, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి దేవి అలంకరణలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో గల శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం సంఘంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శరన్నవరాత్రి మహెూత్సవాలు భాగంగా సోమవారం అమ్మవారికి శ్రీ చక్ర అభిషేకాలు నక్షత్ర హారతి, కుంకుమ పూజలు నిర్వహించారు. శ్రీ వాసవి ప్రార్థన గీత మహిళా సమాజం వారిచే అంబికా విజయం పారాయణం లలితా సహస్రనామ పారాయణం జరిగింది. అమ్మవారికి మంగళ వాయిద్యాలతో బేడాసేవ ఆలయ బేడ మండపంలో జరిగింది. శ్రీవాసవి మాత భక్తులకు శ్రీ సరస్వతి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. మండపంలో జక్కుల సురేష్ కుమార్ శిష్య బృందం చే కూచిపూడి జానపద నృత్య ప్రదర్శన భక్తులు ఎంతగానో అకట్టుకుంది. కార్యక్రమంలో . ఆలయ అధ్యక్షులు బిల్లపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు. కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ పువ్వల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ఇలవేల్పు ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా సోమవారం బాలాలయంలో రుద్రాభిషేకం, హెూమం, దీపాలంకరణసేవ అమ్మవారికి కుంకుమార్చన అర్చకులు వేద పండితులు ఘనంగా నిర్వహించారు. దసరా నవరాత్రుల సందర్భంగా ఉచిత అన్నదాన విరాళాలు దాతలు పిల్లాసూర్య జనార్దన్ రావు విజయలక్ష్మి దంపతులు, కర్రి అప్పారావు లలిత శివ జ్యోతి దంపతులుదంపతుల సహకారంతో ఏర్పాటుచేసిన అన్నసమారాధన ను దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బందారు ప్రసాద్, ధర్మకర్తలు బుద్ధ నర్సింగరాజు, పీలా లక్ష్మి శ్రీనివాసరావు, ఆడారి ఉమా శ్రీనివాసరావు, గొల్లవిల్లి నర్సింగరావు, కొండూరు రమేంద్రనాథ్, పాము అనురాధ సన్నిబాబు, కంటపల్లి శోభారాణి వెంకటరావు, మల్లవరపు ఈశ్వరావు, యనమండ్ర శ్రీనివాసు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలోని పుల కంఠం పొన్నపులు పంచాయతీ చిన్న కుముందాన్ పేట గ్రామానికి చెందిన గెంజి ఈశ్వరరావు టీపీఎస్ 50 ఎక్స్ఎల్ మోపెట్ ఏపీ 39 యస్ కె 4950 మోపెడ్ బండిపై నాటు సారా తరలిస్తుండగా అతనిని అదుపులోకి తీసుకుని 10 లీటర్ల నాటు సారాను స్వాధీన పరుచుకొని అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించినట్లుగా తెలిపారు. సందర్భంగా ఎసిఐ మహేశ్వరావు మాట్లాడుతూ ఎవరైనా సారా క్రయ విక్రియలు, గంజే అక్రమ రవాణా వంటి కార్యక్రమాలు చేస్తున్నట్లుగా సమాచారం ఉంటే తమ పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, ఇచ్చిన వారి యొక్క వివరాలు గొప్పంగా ఉంచుతామని తెలిపారు.

బాల్య వివాహ రహిత సమాజాన్ని నిర్మించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బాల్య వివాహ రహిత సమాజాన్ని తయారు చేయాలని డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శోభారాణి పేర్కొన్నారు. డిఆర్డిఏ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో బాల్య వివాహాల రహిత ఆంధ్ర ప్రదేశ్ తయారు చేయుటకు తమ వంతు బాధ్యత వహిస్తామని స్వయం సహాయక సంఘాల ప్రతిజ్ఞ చేశాయి.

డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శోభారాణి మాట్లాడుతూ బాల్య వివాహాల రహిత ఆంధ్ర ప్రదేశ్ కొరకు స్వయం సహాయక సంఘాలన్ని ప్రతిజ్ఞ చేయాలన్నారు. బాల్య వివాహం వలన జరిగే దుష్పరిణామాలు సమాజంలో అందరికీ తెలియజేయాలని, అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండకుండా వివాహము చేయకూడదన్నారు. బాల్య వివాహంలో పాల్గొనడం మరియు ప్రోత్సహించడం చట్టప్రకారం నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కుటుంబంలో అమ్మాయిల పట్ల ఎటువంటి వివక్ష చూపించకూడదని, వారికి విద్య, ఉద్యోగ అవకాశాలు పొందుటకు ప్రోత్సహించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘ సమావేశాలలో, విద్య, బాల్య వివాహాలు, రక్త హీనతపై తప్పనిసరిగా చర్చించాలన్నారు. బాల్య వివాహ రహిత స్వయం సహాయక సంఘాన్ని, గ్రామ సంఘాన్ని, మండల సమాఖ్యను, జిల్లా సమాఖ్యను తయారు చేయడం సంబంధించిన కార్యక్రమాలలో సంఘ సభ్యులు చురుకుగా పాల్గొనాలన్నారు. బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ మరియు బాల్య వివాహ రహిత భారత్ తయారు చేయడం కొరకు ప్రతిఒక్కరు బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు.

ఈ ప్రతిజ్ఞ కార్యక్రమంలో డివిజనల్ అభివృద్ధి అధికారి పూర్ణిమ దేవి, స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

బద్దే దుర్గా పాదయాత్రకు సంఘీభావం తెలిపిన జనసైనికులు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలలంటూ జనసేన కార్యకర్త పవన్ కళ్యాణ్ విరాభిమాని బద్దె దుర్గా తాను భవాని మాలను ధరించి విశాఖపట్నం జిల్లా నుంచి విజయవాడ ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ సన్నిధి వరకు చేపడుతున్న పాదయాత్రలో భాగంగా సోమవారం నాడు యలమంచిలి పట్టణంలో గల సైతారుపేట కూడలిలో యలమంచిలి జనసేన కోర్ కమిటీ సభ్యులు కొతారు నరేష్ బద్దె దుర్గాకు పట్టణ జనసైనికులతో కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ నిరుపేదలకు మంచి జరగాలన్నా రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా పవన్ కళ్యాణ్ లాంటి సమర్థుడైన వ్యక్తి ముఖ్యమంత్రి అవ్వాలని, 'పవన్ రావాలి పాలన మారాలి' అంటూ నినాదాలు చేశారు. అనంతరం దుర్గాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు కొండియ్య నాయుడు, వై.గోవింద్, బాబ్జి, కను, కె. షీలా, గణేష్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8885687610,
7981904385

ప్రపంచ శాంతి కోసం తారా మసీద్ జమాత్ ఆత్మీయ కలయిక

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మద్దిలపాలెం మంగాపురం కాలనీ తారా మసీద్ ఆత్మీయ కలయిక శ్రీకాకుళం కళింగపట్నం సయ్యద్ కళింగ మదీనా ఔలియా దర్గాను దర్శించుకొని ప్రపంచ శాంతి కోసం అన్ని మతాల మరియు ఈ భూప్రపంచంలో ఉన్న ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని తారా మసీద్ జమాత్ సభ్యులందరూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో తార మసీద్ జమాత్ పెద్దలు తార యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

దసరా సెలవుల్లో పాఠశాలల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు

మంగళగిరి, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని అన్ని ప్రయివేటు మరియు ప్రభుత్వ విద్యా సంస్థలు రాష్ట్ర విద్యా శాఖ అధికారులు ప్రకటించిన దసరా పండుగ సెలవులను తప్పని సరిగా పాటించి తీరాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు తెలిపారు. ఈ దసరా సెలవుల్లో విద్యా సంస్థలు తరగతులు నిర్వహించినా, అన్లైన్ తరగతులు నిర్వహించినా తప్పక పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. సోమవారం మంగళగిరిలోని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ కార్యాలయంలో కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు మాట్లాడుతూ కొన్ని జిల్లాల్లో సెలవుల విషయములో ప్రభుత్వ నియమ నిబంధనలను కొన్ని ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు పాటించడం లేదని కమిషన్ కార్యాలయానికి ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు.

రాష్ట్రంలో కొన్ని కార్పొరేట్ విద్యా సంస్థలు ఆన్ లైన్ తరగతులు నిర్వహిస్తున్నారని, మరికొన్ని విద్యా సంస్థలు మొబైల్ ఫోన్ ద్వారా హోమ్ వర్కులు చేయమని బాలలకు ఒత్తిడి తీసుకొని వస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కడ అయినా పాఠశాలలు ప్రత్యేక తరగతులు లేదా ఆన్లైన్ తరగతులు లేదా ఆన్లైన్ పరీక్షలు నిర్వహిస్తూ ఉంటే రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ వారి మెయిల్‌కి apscpcr2018@gmail.com మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చున్నారు. అలాగే మండల, జిల్లా స్థాయి విద్యా శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలను గుర్తించి తగు శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని బాలల హక్కుల చైర్ పర్సన్ కేసలి అప్పారావు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయం మీద అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

కామాక్షి అమ్మవారి ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం నిదానం దొడ్డిలో కొలువైన శ్రీ కామాక్షి ఆలయంలో దసరా నవరాత్రి మహోత్సవాలలో భాగంగా సోమవారం గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ మండపంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి కుంకుమ పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కోటిపల్లి శ్రీను, విశ్వబ్రాహ్మణ సంఘ జిల్లా అధ్యక్షులు ముత్తుర్తి గంగారావు. వైస్ చైర్మన్ శొంఠ్యాణ సతీష్, కోశాధికారి తణుకు రవి, పట్టణ సంఘం అధ్యక్షులు కోటిపల్లి జేజబాబు, కార్యదర్శి కొమ్మోజి రాజు, కోశాధికారి పొన్నాడ వెంకట నర్సింహ ఆచారి పెదబాబు, కుమార్, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అధ్వాన్న స్థితిలో అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్

ప్రయాణికులకు కనీస వసతుల కరువు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే ఆయన ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ఆర్టీసీ బస్సు కాంప్లెక్స్‌ను నిర్వహించడం అధికారుల అలసత్వానికి అద్దం పడుతుందని వైసిపి అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకుడు దాడి రత్నాకర్ అన్నారు. సోమవారం ఆర్టిసి కాంప్లెక్స్ ను ఆయన పరిశీలించారు. కాంప్లెక్స్‌లో కనీస అవసరాలు అయినా త్రాగునీరు, మరుగుదొడ్లు నిర్వహణ సరిగ్గా జరగడం లేదని అన్నారు. ప్రయాణికులకు అవసరమైన డిజిటల్ బోర్డులు, టివీలు పనిచేయని విధంగా మూలన పడ్డాయని ధ్వజమెత్తారు. స్టాబ్లు పెచ్చులు రాలిపోతూ, కాంప్లెక్స్ చుట్టూ తుప్పల పెరిగి శిథిలావస్థకు తీసుకువచ్చారని అన్నారు. కాంప్లెక్స్‌లో పరిశుభ్రత కొరవడిందన్నారు.

అనకాపల్లి మున్సిపాలిటీ జీవీఎంసీలో విలీనమైనప్పటికీ ప్రజలకు, విద్యార్థులకు బస్సు పాస్ విషయంలో అనకాపల్లి వరకు సిటీపాస్ ఇవ్వడం లేదని, ఎందుకని ప్రశ్నించగా అనకాపల్లి ఇంకా జీవీఎంసీలో విలీనం కాలేదని చెప్పడం హాస్యాస్పదమన్నారు. అనకాపల్లి ప్రాంత వాసులు జీవీఎంసీకి పన్నుల రూపంలో ఎంతో రాబడి అందిస్తున్నప్పటికీ ఇలా చిన్నచూపు చూడడం అన్యాయమన్నారు. ఇక్కడ ప్రాంతంలో ఉన్న మరో సమస్య హైవే మీద నుంచి రాజమండ్రి, విజయవాడ, హైదరాబాద్ దూర ప్రాంతాలకు వెళ్లే ఎక్స్ప్రెస్‌లు అనకాపల్లి జిల్లా అయినప్పటికీ లోపలికి రాకుండా హైవే మీద నుంచే వెళ్లిపోవడం ప్రజలు నానా కష్టాలు పడి ఎండలో బస్ షెల్టర్ లేకుండా నిలుచొని బస్సుల కోసం పడిగాపులు కాస్తూ ప్రయాణాలు చేయడం ఎంతో బాధాకరమన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ లో గల దుకాణాలను కూడా పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రధాన సమస్యలన్నింటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు 80 వార్డు ఇంచార్జ్ కొణతల భాస్కర్, ఉత్తరాంధ్ర టీస్ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మళ్లి రమణబాబు, విల్లూరి రాజేష్, కటారి దేవుడు, ఇంటి త్రినాథ్, రేపాక ఇంద్ర కుమార్, వేగి పవన్ కుమార్, కాండ్రేగుల సాంబశివరావు, ఆడారి రవి కుమార్, మారిశెట్టి శ్రీను, దాడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి ఘన వీడ్కోలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలలో ఒక రోజు పర్యటన నిమిత్తం సోమవారం ఉదయం 10.35 నిముషాలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకొన్న ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పర్యటన అనంతరం సాయంత్రం 3:50 గంటలకు తిరిగి విశాఖ విమానాశ్రయానికి చేరుకొన్నారు. అనంతరం 3:57 గంటలకు విజయవాడకు ప్రత్యేక విమా నంలో బయలుదేరి వెళ్లారు. విమానాశ్రయంలో ఉప ముఖ్య మంత్రి బూడి ముత్యాల నాయుడు, జిల్లా ఇంచార్జి మంత్రి మరియు ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఐటి శాఖామా త్యులు గుడివాడ అమర్ నాథ్, తితిదే మాజీ చైర్మన్ వై.వి.సుబ్బా రెడ్డి, విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి, జిల్లా కలెక్టరు డా. ఎ.మల్లికార్జున, పోలిసు కమిషనరు ఎ.రవి శంకర్, జి.వి.యం.సి. కమిషనరు సాయి కాంత్ వర్మ, డి.సి.సి.బి. చైర్మన్ కోలా గురువులు, ఆర్.డి.ఒ. హుస్సేన్ సాహెబ్ తదితరులు ముఖ్యమంత్రికి ఘన వీడ్కోలు పలికారు.

కామాక్షి అమ్మవారి ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక నిదానంద్దొడ్డిలో కొలువైన శ్రీ కామాక్షి ఆలయంలో దసరా నవరాత్రి మహోత్సవాలు భాగంగా సోమవారం అమ్మవారు గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ మండపంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కోటిపల్లి శ్రీను, విశ్వబ్రాహ్మణ సంఘ జిల్లా అధ్యక్షులు ముత్తుర్తి గంగారావు. వైస్ చైర్మన్ శొంఠ్యాణ సతీష్, కోశాధికారి తణుకు రవి, పట్టణ సంఘం అధ్యక్షులు కోటిపల్లి జేజబాబు, కార్యదర్శి కొమ్మోజి రాజు, కోశాధికారి పొన్నాడ వెంకట నర్సింహ ఆచారి పెదబాబు, కుమార్, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

We inspire your child to reach academic success... this enrich your child to achieve their goals and flourish them in their career...
SVBM's Lilliputs Pre-schools
Play Group 1.5 - 2.5 yrs AGE GROUP
Nursery 2.5 - 3.5 yrs AGE GROUP
Junior KG 3.5 - 4.5 yrs AGE GROUP
Senior KG 4.5 - 5.5 yrs AGE GROUP
8-31-1, Shiridi Colony, Thotapalem, Vizianagaram - 535001.
9177734568 / 7995534568 / 8686280209.

శ్రీ మురలాశెట్టి సునీల్ కుమార్ గారి ఆధ్వర్యంలో టెస్ట్ కెరీర్స్ ఇండియా, కాకినాడ
వారి సహకారంతో మినీ జాబ్ మేళా
తేది : 17.10.2023 @10 am
వేదిక : టెస్ట్ కెరీర్స్ ఇండియా ఆఫీస్,
రైతు మార్కెట్ ఎదురుగా, గాంధీనగర్, కాకినాడ
శ్రీ కే.వి. రమణ గారు
శ్రీ మురలాశెట్టి సునీల్ కుమార్ గారు
జాబ్ మేళాలో పాల్గొనే కంపెనీలు

S.NO	NAME OF THE COMPANY	NAME OF THE POST	QUALIFICATION	GENDER	SALARY	NO OF VACANCIES	WORK LOCATION
1	HETERO	PRODUCTION CHEMIST	B.Sc (Chemistry)	Male below 27 years	3.09 LPA + (Food & Accom)	150	NAKKAPALLI
		QC/QA	B.Pharmacy, M.Pharmacy, M.Sc (Chemistry & Organic Chemistry)		2.8 LPA + (Food & Accom)	100	
		WAREHOUSE OFFICER	B.com (Computers)		2.29 LPA + (Food & Accom)	30	
		Jr. Technician & Jr. Supervisor	ITI (Fitter), Diploma (Mechanical)		1.5 LPA to 2.35 LPA + (Food & Accom)	60	
2	Paytm	Sales Officer	Any Degree, MBA	Male/Female Below 35 Years	4 Lacs to 6 Lacs pa + (Incentives)	50	Hyderabad
3	pnb MetLife	Business Development Manager	Intermediate & Degree (1 to 2 Years Sales or Marketing Exp)	Male Below 30 Years	Rs.20,000/- to Rs.30,000/- pm + (Incentives)	15	Kakinada
		Telecallers	Intermediate & Degree (Exp in Telecalling)		Rs.12,000/- to Rs.15,000/- pm	10	

పూర్తి వివరాలకు సంప్రదించండి : 9154762596, 9515258225

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, ,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676